కడప-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

సోమవారం 16 మార్చి 2026


## మదనపల్లెలో జిల్లా ఎస్పీ కార్యాలయం ప్రారంభం



మదనపల్లెక్రైమ్, మార్చి 15, ప్రభాతవార్త:

మదనపల్లెలో అన్నమయ్య జిల్లా ఎస్పీ కార్యాలయాన్ని స్థానిక బెంగుళూరు రోడ్డులో ఆదివారం ప్రారంభించారు. ఉదయం వేద పండితులతో కలసి జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి, అడిషనల్ ఎస్పీ వెంకటాద్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జిల్లా ఎస్పీ కార్యాలయాన్ని ప్రారంబించారు. ప్రజల, ప్రభుత్వ ఆస్థుల పరిరక్షణ, నేరాల నియంత్రణతో పాటు మహిళ భద్రతపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు ఎస్పీ తెలిపారు. ఇక నుంచి ప్రతి సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జిల్లా ఎస్పీ కార్యాలయం నుంచి ఉంటుందన్నారు. కార్యక్రమంలో పట్టణంలోని సిఐలు, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

### ప్రజా దర్బార్ కార్యక్రమంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



చిన్నమండెం మార్చి 15 ప్రబాతవార్త:

ఆదివారం ఉదయం మండలంలోని బోరెడ్డిగారిపల్లిలో మంత్రి స్వగృహం నందు జిల్లా నలుమూలల నుండి వచ్చిన అధికారులు ప్రజలతో ప్రజా దర్బార్ నిర్వహించారు ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రజల సమస్యలు,అభ్యర్థనలు, వినతులు స్వయంగా విని తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ప్రజలకు అందుబాటులో ఉండి,సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడం తమ ప్రధాన లక్ష్యమని మంత్రి గారు తెలిపారు.ఈ సందర్భంగా పలువురు కలిసి తమ సమస్యలను వివరించగా, వాటిని పరిష్కరించేందుకు హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా కొంతమంది అధికారులు ప్రజలు దుశ్యాలువ పుష్పగుచ్చములతో మంత్రిని సత్కరించినారు.

## రాయచోటిలో ముస్లిం సోదరులకు

# ఘనంగా ఇఫ్తార్ విందు

### రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రిమండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఏర్పాటు



రాయచోటి మార్చి 15 ప్రభాతవార్త :

రాయచోటిలో ముస్లిం సోదరులకు ఘనంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసిన రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రిమండిపల్లి రాంప్రసాద్ రెడ్డి. ఈ ఇఫ్తార్ విందు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర మైనార్టీ సంక్షేమ మరియు న్యాయశాఖ మంత్రి ఎం ఎం డి ఫరూక్ , కడప జిల్లా సీనియర్ మైనారిటీ నాయకులు అమీర్ బాబు హాజరై కార్యక్రమాన్ని మరింత విశిష్టంగా నిలిపారు. రాయచోటి పట్టణంలో నిర్వహించిన ఈ ఇఫ్తార్ విందు కార్యక్రమం మత సామరస్యానికి, సోదరభావానికి ప్రతీకగా నిలిచిందని మంత్రి పేర్కొన్నారు. రంజాన్ పర్వదినాల సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి ఉపవాస విరమణ చేయడం ఎంతో ఆనందంగా ఉందని ఆయన తెలిపారు. రాయచోటి నియోజకవర్గం నుంచి వేలాది మంది ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం తమకు ఒక భాగ్యంగా భావిస్తున్నట్లు మంత్రి మండిపల్లి రాం... మధ్య స్నేహభావం, పరస్పర గ... ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ... రాష్ట్రంలో మైనారిటీల సంక్షేమానికి ... వేస్తోందని, వారి విద్య, ఉపాధి, సామాజిక అభివృద్ధికి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని వివరించారు. ముస్లిం మైనారిటీల కోసం షాది ఖానాల నిర్మాణం, స్మశాన వాటికలకు ప్రహరీ గోడలు, మౌలిక వసతుల అభివృద్ధి వంటి అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని తెలిపారు. సామరస్యంతోనే సమాజం అభివృద్ధి చెందుతుందని, హిందూ ముస్లింలు ఐక్యంగా ముందుకు సాగితేనే ప్రాంతీయ అభివృద్ధి సాధ్యమవుతుందని మంత్రులు పిలుపునిచ్చారు. ఈ ఇఫ్తార్ విందులో హిందూ, ముస్లిం సోదరులు కలిసి పాల్గొనడం సామాజిక ఐక్యతకు నిదర్శనంగా ...స్మరించుకున్నారు. గతంలో ఈ ప్రాంత ప్రజల ప్రేమాభిమానాలను పొందిన సందర్భాలను గుర్తు చేసుకున్నారు. దివంగత నే తఎన్ . టీ . రామ రావు పాలనలో రాయచోటి అభివృద్ధి దిశగా పలు కీలక కార్యక్రమాలు అమలయ్యాయని పేర్కొన్నారు. సామరస్యంతో అభివృద్ధి ఐక్యతతో ముందుకు రాయచోటి అభివృద్ధి చెందేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు ఈ కార్యక్రమంలో ముస్లిం మైనారిటీ నాయకులు, మత పెద్దలు, యువత, అభిమానులు మరియు పార్టీ కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.







## పదవ తరగతి పరీక్షలకు

# కట్టుదిట్టమైన ఏర్పాట్లు



ఎడ్యుకేషన్ మార్చి 15 ప్రభాతవార్త :

జిల్లాలో నిర్వహించనున్న ఎస్.ఎస్.సి పబ్లిక్ పరీక్షలకు అన్ని విధాలుగా పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి తెలిపారు. మార్చి 16 నుండి ఏప్రిల్ 1 వరకు ప్రతిరోజూ ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.45 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.జిల్లాలో రెగ్యులర్ అభ్యర్థులుగా మొత్తం 27,731 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారు. వీరిలో 14,202 మంది బాలురు, 13,529 మంది బాలికలు ఉన్నారు. ప్రభుత్వ పాఠశాలల నుండి 13,486 మంది, ప్రైవేట్ పాఠశాలల నుండి 14,245 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. అలాగే ఒకసారి ఫెయిల్ అయిన ప్రైవేట్ అభ్యర్థులలో 421 మంది కూడా పరీక్షలకు హాజరవుతారు.పరీక్షల నిర్వహణ కోసం జిల్లాలో 167 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. వీటిలో 101 A కేటగిరీ, 66B కేటగిరీ కేంద్రాలు ఉన్నాయి. పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు 167 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 167 మంది డిపార్ట్‌మెంటల్ అధికారులు, 1,624 మంది ఇన్విజిలేటర్లను నియమించారు. అదనంగా మాల్ ప్రాక్టీసులను నివారించేందుకు 7 ఫ్లయింగ్ స్క్వాడ్లు, 30 సిట్టింగ్ స్క్వాడ్లు పనిచేస్తాయి.గత అనుభవాల ఆధారంగా జిల్లాలో 9 సున్నితమైన పరీక్షా కేంద్రాలను గుర్తించి అక్కడ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు.అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్కూల్ సొసైటీ పరిధిలో జిల్లాలో 31 పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించనున్నారు. మొత్తం 2,424 మంది అభ్యర్థులు హాజరు కానున్నారు. ఈ పరీక్షల నిర్వహణ కోసం 31 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 31 మంది డిపార్ట్‌మెంటల్ అధికారులు, 328 మంది ఇన్విజిలేటర్లను నియమించారు.పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తూ కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. కేంద్రాల సమీపంలోని జిరాక్స్ సెంటర్లను మూసివేయడంతో పాటు పరీక్షా పత్రాల రవాణాకు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. విద్యార్థులు ఎలాంటి భయాందోళనకు గురికాకుండా పరీక్షా కేంద్రాలకు అర్ధగంట ముందుగానే చేరుకోవాలని, ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించేందుకు అన్ని శాఖల సమన్వయంతో చర్యలు తీసుకున్నామని కలెక్టర్ తెలిపారు.అత్యవసర పరిస్థితుల్లో వెంటనే డయల్ 112 కు సమాచారం ఇవ్వాలని అధికారులకు సూచించారు.

## రంజాన్ పర్వదినం

# మత సామరస్యానికి ప్రతీక

### శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి



పీలేరు మార్చి 15 ప్రభాతవార్త:

అన్నమయ్య జిల్లా పీలేరు పట్టణం మల్లెల గ్రౌండ్ అక్సా మజీద్‌లో ముస్లిం మైనార్టీ సోదరుల ఆహ్వానం మేరకు శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం షేక్ షఫీ వుల్లా ఆధ్వర్యంలో దాదాపు వెయ్యి మందికి ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆకాశంలో కనిపించిన నెలవంక ప్రతి ఇంట శాంతిని, సంతోషాన్ని నింపాలని, మీరు కోరుకున్నవన్నీ ప్రసాదించాలని, ప్రతి ఇంట ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు ఆ అల్లాహ్ ప్రసాదించాలని రంజాన్ పండగ సందర్భంగా క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనను ఖురాన్ ప్రజలకు బోధిస్తుందని ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ముస్లిం సోదరులకు పవిత్రమైన రంజాన్ మాసం అత్యంత ప్రాముఖ్యమైన మాసమని అల్లాహ్‌కు మీరు మరింత చేరువ వ్వాలని ఆశిస్తూ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు, మత పెద్దలు, కూటమి నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, నల్లారి అభిమానుల పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## వివేకా హత్య కేసులో లోతుగా

# విచారణ చేయని సీబీఐ



**భారతిని విచారిస్తే నిజాలు బయటకు వస్తాయి**

**అందరూ మాకు అన్యాయం చేశారు**

**తండ్రి హత్యకు న్యాయం కోసం పోరాటం చేస్తా**

**వైఎస్ సునీత రెడ్డి ఆరోపణలు**

2వ పేజీలో

## పుంగనూరులో

# గుండెలవిసే విషాదం

### బైక్ ఇంజిన్ నుంచి వెలువడిన విషవాయువు పీల్చి ఒకే కుటుంబంలో నలుగురు మృతి



మదనపల్లె క్రైమ్ మార్చి 15 ప్రభాతవార్త.

అన్నమయ్య జిల్లా పుంగనూరు పట్టణంలోని త్యాగరాజు వీధిలో పెను విషాదం చోటుచేసుకుంది. అజాగ్రత్త ఒక నిండు కుటుంబాన్ని బలితీసుకుంది. ద్విచక్ర వాహనం నుంచి వెలువడిన కార్బన్ మోనాక్సైడ్ విషవాయువును పీల్చడంతో ఒకే ఇంట్లో నలుగురు మృతి చెందారు. త్యాగరాజు వీధికి చెందిన మురళి, రేవతి దంపతులు నివాసం ఉంటున్నారు. మురళి వృత్తిరీత్యా నాయి బ్రాహ్మణుడు. ఇటీవల ఆతను తన బజాజ్ సీటీ 100 బైక్‌ను రిపేర్ నిమిత్తం మెకానిక్ వద్దకు తీసుకెళ్లారు. ఇంజిన్ బోర్ చేయించిన అనంతరం రాత్రంతా వాహనాన్ని స్టార్టింగ్‌లో ఉంచాలని మెకానిక్ సూచించడంతో శనివారం రాత్రి బైక్‌ను ఇంటిలో స్టార్టింగ్ లో ఉంచాడు. ఆ గదిలో తండ్రి రామచంద్రయ్య (75), కుమారుడు కార్తీక్ (14), కవల కుమార్తెలు చరిత (7), చందన (7) లు నిద్రిస్తుండగా గది తలుపులు మూసి మురళి దంపతులు మిద్దె పైన మరో గదిలో నిద్రించడానికి వెళ్లారు. ఇల్లు చాలా ఇరుగ్గా ఉండటం, గాలి బయటకు వెళ్లే మార్గం లేకపోవడంతో బైక్ సైలెన్సర్ నుంచి వెలువడిన కార్బన్ మోనాక్సైడ్ గది అంతా వ్యాపించింది. గదిలో నిద్రిస్తున్న రామచంద్రయ్య, కార్తీక్, చరిత, చందన ఆ విషవాయువును పీల్చి ఊపిరాడక వారు నిద్రలోనే ప్రాణాలు విడిచారు. మురళి, రేవతి దంపతులు ఇంటి పైన ఉన్న గదిలో పడుకోవడంతో వారు ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నారు. ఉదయం కిందకు వచ్చి చూసేసరికి నలుగురు అపస్మారక స్థితిలో పడి ఉండటంతో నిర్ఘాంతపోయారు. బండి సైలెన్సర్ నుంచి వచ్చే విషవాయువు నలుగురు ప్రాణాలు తీస్తుందని గ్రహించక చేసిన పొరపాటుకు ఆ దంపతులు కన్నీరు మున్నీరుగా విలపించారు. సమాచారం అందుకున్న పుంగనూరు పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాలను పరిశీలించి, క్లూస్ టీమ్ ద్వారా ఆధారాలు సేకరిస్తున్నారు. మూసి ఉన్న గదిలో పెట్రోల్ వాహనాన్ని ఎక్కువ సేపు స్టార్ట్ చేసి ఉంచడం వల్లే ఈ ఘోరం జరిగిందని ప్రాథమికంగా నిర్ధారించారు. ఒకే కుటుంబంలో నలుగురు మృతి చెందడంతో త్యాగరాజు వీధిలో విషాద ఛాయలు అలముకున్నాయి. ఏడేళ్ల కవల ఆడపిల్లలు చరిత, చందనల మృతి స్థానికులను కలచివేస్తోంది. నిన్నటి వరకు ఆ వీధిలో సందడి చేసిన ఆ చిన్నారి పాపలు, ఇప్పుడు విగతజీవులుగా పడి ఉండటం చూసి త్యాగరాజు వీధి కన్నీరు మున్నీరవుతోంది. వృద్ధాప్యంలో కొడుకుకు తోడుగా ఉండాల్సిన తండ్రి, చేతికి అందివచ్చిన కొడుకు, కళ్లముందు తిరిగే ఆడబిడ్డలు.. ఇలా ఒకేసారి నలుగురు దూరమవ్వడంతో ఆ ఇంట్లో విషాద ఛాయలు అలముకున్నాయి. మృతదేహాలను పుంగనూరు ఆసుపత్రికి తరలించిన పోలీసులు శవ పరీక్షలు అనంతరం కుటుంబ సభ్యులు అప్పగించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పుంగనూరు సిఐ తెలిపారు.

## ప్రతి ఇంటికి సంక్షేమం

# కూటమి ప్రభుత్వ ధ్యేయం

### టిడిపి అసెంబ్లీ ఇన్చార్జ్ జగన్మోహన్ రాజు



వార్డులో ఇంటింటికి వెళ్లి యోగక్షేమాలు తెలుసుకుంటున్న జగన్ మోహన్ రాజు

రాజంపేట, మార్చి15 ప్రభాతవార్త

ప్రతి ఇంటికి సంక్షేమం ఫలాలు అందించాలన్న లక్ష్యాన్ని పెట్టుకుని కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని రాజంపేట తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు. ఆదివారం ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా రాజంపేట పట్టణం మున్సిపాలిటీ పరిధిలోని రాంనగర్ 6,7 వార్డులలో పార్టీ నాయకులు కలిసి ఆయన పర్యటించారు. ప్రతి ఇంటికి వెళ్లి బాగోగులను కనుగొన్నారు. సంక్షేమ పథకాలు ఎలా అందుతున్నాయని వాకబు చేశారు.ఎన్డీఏ కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారా లేదా అని కనుక్కున్నారు. ఇంటింటికి తిరుగుతూ ప్రజా సమస్యలను తెలుసుకుని, పరిష్కరించేందుకే మీ ముందుకు వచ్చానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎప్పుడూ లేని విధంగా పెట్టుబడులు వచ్చాయని చెప్పారు.అదేవిధంగా గత వైకాపా పాలనకు ప్రస్తుత ఎన్డీఏ కూటమి ప్రభుత్వ పాలనకు ప్రజలు వ్యత్యాసాన్ని తెలుసుకున్నారని అన్నారు. అస్తవ్యస్తమైన రాష్ట్రాన్ని గాడిలో పెడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ సి సుధాకర్,రాష్ట్ర కార్యదర్శి ఇడిమడకల కుమార్,పట్టణ అధ్యక్షులు దగ్గుపాటి సుబ్రహ్మణ్యం నాయుడు, నందలూరు సొసైటీ చైర్మన్ ప్రవీణ్ కుమార్,లీగల్ సెల్ పార్లమెంట్ అధ్యక్షులు టి లక్ష్మీనారాయణ,పట్టణ ప్రధాన కార్యదర్శి అడపాల శ్రీనివాసులు,మాజీ కౌన్సిలర్ గుగ్గిళ్ళ చంద్రమోళి,పార్లమెంట్ కార్యదర్శి ఎస్కే కరీ మ్,పట్టణ క్లస్టర్ ఇంచార్జ్ కొల్లి రెడ్డయ్య నాయుడు,మాజీ పట్టణ అధ్యక్షులు సంజీవరావు, మాజీ కౌన్సిలర్ మనుబోలు వెంకటేశ్వర్లు,తెలుగు యువత నాయకులు రేవూరి నరసింహ,డాక్టర్ నవీన్ కుమార్,ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మంద శ్రీనివాసులు,తెలుగు యువత పట్టణ అధ్యక్షులు నాగుల రమేష్,పీరు సాహెబ్, జడ శివకుమార్, తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు

# చినబాబు జన్మదిన వేడుకలు

### ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి





చినబాబును సత్కరిస్తున్న మంత్రి

మదనపల్లి, మార్చి 15 ప్రభాతవార్త:

తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు జన్మదిన వేడుకలు అంబరాన్ని తాకాయి. శనివారం అర్ధరాత్రి నుండి ఆదివారం రాత్రి వరకు మదనపల్లి పట్టణం, నియోజకవర్గంలోని మూడు మండలాల్లో తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, చినబాబు అభిమానులు ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. పలుచోట్ల కేక్ కటింగ్ నిర్వహించే టిడిపి కార్యకర్తల ద్వారా జన్మదిన శుభాకాంక్షలు అందుకున్నారు. చినబాబు పుట్టినరోజు సందర్భంగా నీరుగట్టువారిపల్లి లోని ఆయన స్వగృహంలో వందలాదిమంది సమక్షంలో కేక్ కటింగ్,సన్మానాలు అందుకున్నారు. చినబాబు జన్మదిన వేడుకలకు రాష్ట్ర రవాణా, క్రీడా యువజన సర్వీసుల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి హాజరయ్యారు. మంత్రి చేతుల మీదుగా కేక్ కటింగ్ నిర్వహించారు. చినబాబును శాలవతో ఘనంగా మంత్రి సన్మానించారు. తన అభిమాన నాయకుడు జన్మదినాన్ని పురస్కరించుకొని సుమారు వందమందికి పైగా రక్తదానం చేశారు. అనంతరం ఎన్టీఆర్ సర్కిల్ లోని నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలవేసి పాలాభిషేకం చేశారు. అక్కడినుండి బెంగళూరు రోడ్డులోని కేకే న్యూ సిటీ విల్లా ప్రాంతంలో వేర్ వందలాది మంది తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలకు భారీ ఎత్తున అన్నదానం నిర్వహించారు. చినబాబు జన్మదినాన్ని మదనపల్లి పట్టణంలో ఎక్కడ చూసినా భారీ స్థాయిలో ఫ్లెక్సీలు,హూర్డింగులు ఏర్పాటు తమ అభిమానాన్ని కార్యకర్తలు చాటుకున్నారు. తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి చినబాబు కృతజ్ఞతలు తెలిపారు. ఈ జన్మదిన వేడుకల్లో మాజీ శాసనసభ్యుల దొమ్మలపాటి రమేష్, టిడిపి సీనియర్ నాయకులు రాటకొండ బాబు రెడ్డి , జనసేన రాయలసీమ కోఆర్డినేటర్ రామదాస్ చౌదరి, తంబళ్లపల్లి నియోజకవర్గ టిడిపి సమన్వయకర్త సీడ్ మల్లికార్జున నాయుడు ,జ్ఞానాంబిక అధినేత రాటకొండ గురుప్రసాద్, విజయ భారతి స్కూల్ అధినేత సేతు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనార్టీ నాయకులు ఎస్ ఏ మస్తాన్, రాజంపేట పార్లమెంటు టిడిపి ప్రధాన కార్యదర్శి పఠాన్ ఖాదర్ ఖాన్, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పచ్చిపాల రామకృష్ణ, కౌన్సిలర్ తులసి, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ ప్రభాకర్,మార్కెట్ కమిటీ చైర్మన్ జంగాల శివరాం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రామిశెట్టి ఆంజనేయులు,టిడిపి యువ నాయకులు యాలగిరి దొరస్వామి నాయుడు,పట్టణ అధ్యక్షులు నాదెండ్ల అరుణ్ తేజ,రామసముద్రం మండల అధ్యక్షులు విజయ్ గౌడ్, మహబూబ్ ఖాన్,బండి అమర, ప్రభు గౌడు, శ్రీకాంత్, జనసేన పార్టీ నాయకులు హరి, దారం అనిత, మాజీ కౌన్సిలర్లు నీలకంఠ, నాగరాజ, పెద్ద సంఖ్యలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పది తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం

**జిల్లాలో 28,152 మంది విద్యార్థులు - 167 పరీక్షా కేంద్రాలు - 7 ఫ్లైన్ స్క్వాడ్లు 30 సీటింగ్స్ స్క్వాడ్స్**



**ఎడ్యుకేషన్, మార్చి 14 ప్రభాతవార్త :**
పది తరగతి పరీక్షలకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని సన్నాహాలు చేసింది జిల్లాలో నిర్వహించనున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా విద్యాశాఖ అధికారులు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 28,152 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలకు హాజరుకానున్నారు. ఇందులో రెగ్యులర్ విద్యార్థులు27731 కాగా ప్రైవేట్ గా 421 మంది విద్యార్థులు పరీక్షలు రాయున్నారు మొత్తంగా బాలురు 14,486 మంది కాగా బాలికలు 13666 మంది పరీక్షలకు హాజరుకానున్నారు వీరి కోసం జిల్లా అంతటా 167 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్షల నిర్వహణను సమర్థవంతంగా చేపట్టేందుకు 1,783 మంది ఇన్విజిలేటర్లు, 167 మంది చీఫ్ సూపరింటెండెంట్లు మరియు ఇతర విభాగాల అధికారులు పరీక్షా కేంద్రాల్లో విధులు నిర్వర్తించనున్నారు.పరీక్షలు నిష్పక్షపాతంగా జరిగేలా ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు డీఈఓ తెలిపారు. జిల్లాలో 7 ఫ్లయింగ్ స్క్వాడ్లు మరియు 30 సిట్టింగ్ స్క్వాడ్లు ఏర్పాటు చేసి పరీక్షా కేంద్రాలపై పర్యవేక్షణ కొనసాగించనున్నట్లు చెప్పారు. అదేవిధంగా సమస్యాత్మకంగా గుర్తించిన 9 పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించినట్లు తెలిపారు. తాగునీరు, వైద్య సహాయం, శానిటేషన్ వంటి ఏర్పాట్లు కూడా చేయబడినట్లు చెప్పారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకుని ప్రశాంతంగా పరీక్షలు రాయాలని విద్యాశాఖ అధికారులు సూచించారు.అలాగే పరీక్షల సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు మరియు సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని చర్యలు తీసుకుంటున్నామని డీఈఓ శంషుద్దీన్ తెలిపారు. పరీక్షల నిర్వహణలో పారదర్శకత, క్రమశిక్షణకు ప్రాధాన్యత ఇస్తూ విద్యార్థులకు అనుకూల వాతావరణంలో పరీక్షలు నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉందని ఆయన పేర్కొన్నారు.

## మండలంలో నాలుగు పరీక్షా కేంద్రాలు

**వాల్మీకిపురం మార్చి 15 ప్రభాతవార్త :**
మండలంలో నేటి నుంచి పదో తరగతి పరీక్షలు ప్రారంభం కానున్నాయని మండల విద్యాధికారి వెంకటరత్నం ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల వ్యాప్తంగా నాలుగు పరీక్ష కేంద్రాలు ఉండగా అందులో 514 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాయనున్నారని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద గట్టి పోలీసులు బందోబస్తుతో పాటు,విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులందరూ అరగంట ముందే పరీక్ష కేంద్రాల వద్దకు చేరుకోవాలని సూచించారు.

## హైదరాబాదులో డాక్టర్ కోడూరు ప్రభాకర్ రెడ్డికి ఉత్తమ సాహితీవేత్త పురస్కారం



**ప్రొద్దుటూరు అర్బన్ మార్చి 15, ప్రభాతవార్త**
హైదరాబాదులోని తెలంగాణ సారస్వత హాల్లో జరిగిన శాంతా వసంత ట్రస్ట్ తరపున పద్మభూషణ్ డాక్టర్ వరప్రసాద్ రెడ్డి ఉత్తమ సాహితీ వేత్త పురస్కారాన్ని డాక్టర్ కోడూరు ప్రభాకర్ రెడ్డికి ఆదివారం అందించారు. డాక్టర్ దేవులపల్లి రామానుజరావు కళామందిరంలో ఈ పురస్కారాన్ని తెలంగాణ సారస్వత పరిషత్ కార్యదర్శి జె చెన్నయ్య,అధ్యక్షుడు ఎల్లూరి శివారెడ్డి, డాక్టర్ వరప్రసాద్ రెడ్డి,తెలంగాణ పూర్వ ప్రభుత్వ సలహాదారుడు కె.వి రమణాచారి, వసంత ప్రసాద్ రెడ్డి చేతుల మీదుగా ఈ అవార్డును స్వీకరించారు. ఈ అవార్డుతో పాటు వీరికి లక్ష రూపాయల నగదు జ్ఞాపిక ప్రశంసా పత్రము శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ ప్రభాకర్ రెడ్డి వృత్తిచే వైద్య నిపుణుడైన ప్రవృత్తిచే సాహితీ దురంధరుడు అని వారు ఇంతవరకు 50 పుస్తకాలను రాసి సాహితీ లోకానికి విశేష కృషి జరిపినందుకు ఈ పురస్కారాన్ని ఇస్తున్నామని ప్రకటించారు. ఈ పురస్కారం రావడం పట్ల కడప జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి జింకా సుబ్రహ్మణ్యం ఒక ప్రకటనలో హర్షం ప్రకటించారు.

## వివేకా హత్య కేసులో లోతుగా విచారణ చేయని సీబీఐ

**పులివెందుల, మార్చి 15, ప్రభాతవార్త :**
మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ) లోతుగా విచారణ చేపట్టలేదని, కీలక ఆధారాలను కూడా పట్టించుకోలేదని ఆయన కుమార్తె వైఎస్ సు నీత రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. ఆదివారం వైఎస్ వివేకానంద రెడ్డి 7వ వర్ధంతి సందర్భంగా పులివెందుల పట్టణంలోని వివేకా సమాధి వద్ద కుటుంబ సభ్యులతో కలిసి ఆమె ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి నివాళులు అర్పించారు. అనంతరం పట్టణంలోని తన స్వగృహం నం దు ఏర్పాటు చేసిన మీడియా సమావేశం నిర్వహించిన సునీత రెడ్డి, తన తండ్రి హత్య కేసుకు సంబంధించిన ఆధారాలను ప్రజెంటే షన్ రూపంలో వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, హత్య కేసులో కీలక నిందితులపై తాను పలుమార్లు వివరాలు చెప్పి నా సీబీఐ వాటిని సీరియస్‌గా తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. హత్యకు ముందు, తరువాత నిందితుల మధ్య జరిగిన ఫోన్ సంభా షణలు మరియు సందేశాలు చాలా కీలకమని, ముఖ్యంగా కిరణ్ యాదవ్ హత్యకు ముందు, తర్వాత అనేక మందితో ఫోన్లో మాట్లాడి నట్టు ఆధారాలు ఉన్నాయని తెలిపారు. ఓ పత్రికలో వివేకానంద రెడ్డి గుండెపోటుతో మరణించారని వార్త రావడానికి ఒక నిమిషం ముందు కిరణ్ యాదవ్‌కు అర్జున్ రెడ్డి మెసేజ్ పంపినట్లు తాను సీబీ ఐకి వివరాలు అందజేసినప్పటికీ వాటిపై సరైన విచారణ జరగలే దన్నారు. కిరణ్ యాదవ్ ఇచ్చిన స్టేట్మెంట్‌ను రాసుకుని వచ్చారని మాత్రమే భావించి సీబీఐ విచారణ ముగించిందని, నిందితుల మధ్య హత్య అనంతరం జరిగిన ఫోన్ కాల్స్, మెసేజ్‌లను కూడా సమ గ్రంగా పరిశీలించలేదని ఆరోపించారు. ఈ కేసులో మరిన్ని ఆధారా లు సమర్పించాలని కోరినప్పుడు తన వద్ద ఉన్న అదనపు ఆధారాలను కోర్టుకు, సీబీఐకి కూడా అందజేసినప్పటికీ వాటిపైనా విచారణ జరగ లేదని సునీత పేర్కొన్నారు. కేసులో పూర్తి నిజాలు బయటపడాలంటే మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి సతీమణి వైఎస్ భారతిని విచా రించాలని ఆమె డిమాండ్ చేశారు. తండ్రి హత్యకు న్యాయం కోసం తాను ఈ స్థాయిలో పోరాడుతున్నప్పటికీ ఇప్పటికీ న్యాయం జరగలే దని, అయినప్పటికీ తన పోరా టం చివరి వరకు కొనసాగుతుందని సునీత రెడ్డి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సునీత భర్త రాజశేఖర్ రెడ్డి, వైఎస్‌ప్రతాప్ రెడ్డి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బద్వేల్‌లో అక్షరాంధ్ర పరీక్షలను తనిఖీ చేసిన మున్సిపల్ కమిషనర్



**బద్వేలు అర్బన్,మార్చి 15 ప్రభాతవార్త :**
బద్వేల్ పురపాలక సంఘం పరిధిలో నిర్వహిస్తున్న అక్షరాంధ్ర పరీక్షలను మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి ఆదివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పరీక్షా కేంద్రాన్ని సందర్శించి పరీక్షల నిర్వహణ విధానం, హాజరైన అభ్యర్థుల వివరాలను పరిశీలించారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో, ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుగుణంగా సక్రమంగా నిర్వహించాలని సంబంధిత సిబ్బందికి సూచనలు చేశారు. అలాగే అక్షరాస్యత పెంపొందించేందుకు ప్రభుత్వం చేపట్టిన అక్షరాంధ్ర కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా చదువు రాని పెద్దలకు కూడా అక్షరాస్యత సాధించే అవకాశం లభిస్తుందని ఆయన పేర్కొన్నారు.

## 33వ వార్డు ప్రజలకు నిరంతరం అందుబాటులో వుంటా

**కౌన్సిలర్ గాజుల శివజ్యోతి**



**ప్రొద్దుటూరు అర్బన్ , మార్చి 15, ప్రభాతవార్త**
33వ వార్డు ప్రజలకు నిరంతరం అందుబాటులో వుంటానని 33వ వార్డు కౌన్సిలర్ గాజుల శివజ్యోతి, టిఎన్టీయుసి కడప పార్లమెంటు అధ్యక్షుడు చింతకుంట కుతుబుద్దీన్ తెలిపారు. ఆదివారం స్థానిక 33వ వార్డు లోని మక్కా మస్జిద్ వద్ద వారు రంజాన్ మాసం సందర్భంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 5 సంవత్సరాలు తమకు వార్డు ప్రజలకు తమపై వున్న నమ్మకం మరువలేనిదన్నారు. వారికి తాము అందుబాటులో వుంటామన్నారు. రంజాన్ మాసంలో తమ పదవీకాలం ముగియడంతో రంజాన్ సందర్భంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసి ప్రజలతో కలిసి ఆనందంగా జరుపుకున్నామన్నారు. కాగా ఈ సందర్భంగా ఇఫ్తార్ విందులో పాల్గొన్న మున్సిపల్ కమిషనర్ రవి చంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణ రెడ్డి, మాజీ ఎంపిపి నంద్యాల రాఘవ రెడ్డి, కడప జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి జబీవుల్లా, పట్టణ టిడిపి అధ్యక్షులు చల్లా రాజగోపాల్ యాదవ్, టిడిపి సీనియర్ నాయకులు ఈ.వి.సుధాకర్ రెడ్డి, యువ నాయకులు బచ్చల ప్రతాప్, మాజీ కౌన్సిలర్లు పోసా భాస్కర్, నూరీ, వద్ది బాలుడు, స్థానికులు బాబా ఫక్రుద్దీన్ తదితరులు పాల్గొని వారిని అభినందించారు.

## మండలంలో ప్రశాంతంగా అక్షర ఆంధ్ర పరీక్షలు



**రామసముద్రం మార్చి 15 ప్రభాతవార్త:**
రామసముద్రం మండలం లో ఆదివారం అక్షర ఆంధ్ర పరీక్షలు నిర్వహించారు. మండల వ్యాప్తంగా నిర్వహించిన పరీక్ష కేంద్రాలలో ఎంపిడిఓ లతీఫ్ ఖాన్ ఏపీ ఎం సాంబశివ తనిఖీ చేశారు. వివిధ గ్రామాల నుండి ఎంపికైన వారు మహిళలు పరీక్షలు రాశారు.ఎంపిడిఓ మాట్లాడుతూ ముందు వయోజన విద్యా కేంద్రాలుగా ఉండేవని వాటి పేరుని అక్షర కేంద్రంగా పెట్టారని, అక్షరాలు రాని వారి కోసం ఈ పరీక్షలు నిర్వహిస్తున్నారని, ప్రతి ఒక్కరు చదవడం, రాయడం నేర్చుకోవాలన్నారు, మండలంలో అక్షరాస్యత పెంపొదించడమే లక్ష్మమని న్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ లతీఫ్ ఖాన్, ఏపీ ఎం సాంబశివ, సచివాలయ వెల్ ఫేర్ అసిస్టెంట్, సీసీ లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వివేకానంద చైతన్య సమితి నూతన కార్యవర్గ ఎన్నిక



**పోరుమామిళ్ల రూరల్, మార్చి 15 ప్రభాతవార్త :**
పోరుమామిళ్ల పట్టణంలోని వివేకానంద భవన్లో జరిగిన సమావేశంలో సమితి నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్ను కోవడం జరిగింది. కమిటీ అధ్య క్షునిగా బీరం రామకృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా గుండెబోయిన శ్రీనివాసులు, ఉపాధ్యక్షులుగా చిన్నపురెడ్డి వెంకటరెడ్డి ,సహా కార్యదర్శిగా కుర్ర చెన్న కృష్ణయ్య మరియు ఆర్థిక కార్యదర్శిగా దుద్యాల అచ్యుత రామారావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులుగా మానం రమణమూర్తి ,నూనె శ్రీనివాసులు ,బొండిగల శ్రీనివాసులు, గంగనపల్లి కొండయ్య,బుర్ర వెంకటరామయ్య , చాటకొండు నాగరాజు, అడపా మధుసూదన్ రావు, పోకల సుబ్బారెడ్డి ,బెల్లంకొండ ఫణి రావు శర్మ,ఉండేలా శ్రీనివాసులు రెడ్డి, కొండా కృష్ణ సుమంత్ రెడ్డి, సోమేశుల రాము ,కావేటి ఉదయభాస్కర్, పొన్నెబోయిన నరేష్, కుందారపు గురు మూర్తి, కందుకూరి చెన్నయ్య ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరు రామకృష్ణారెడ్డి మానం రమణమూర్తి,పోకల సుబ్బా రెడ్డి ,తిరుపతయ్య రాంభూపాల్ రెడ్డి సభ్యులు పాల్గొన్నారు.

## తప్పు చేసినవారికి శిక్ష తప్పదు



**బద్వేలు అర్బన్, మార్చి 15 ప్రభాతవార్త :**
తప్పు చేసిన వారికి ఎప్పటికైనా శిక్ష తప్పదని మాజీ జడ్పీటీసీ బీరం శిరీష పోలి రెడ్డి బ్రదర్స్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు. ఆదివారం వారి స్వగృహంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ చెందిన కోట్ల రూపాయల సొమ్మును అక్రమంగా వినియోగించి పేద రైతులను నష్టపరిచారని ఆమె ఆరోపించారు. ఈ కేసులో కోర్టు నుంచి స్టే తెచ్చుకుని ఇంతకాలం తప్పించుకున్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం డీసీసీ బ్యాంక్ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి చొరవతో విచారణ ముందుకు సాగుతుండటంతో సంబంధిత వ్యక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఇందుకు తన తండ్రి కారణం అంటూ ఆయన పై హత్యాయత్నం చేయడానికి పూనుకున్నారన్నారు. ఆయనకేదైనా దొరికితే వారే బాధ్యత వహించాల్సి వస్తుందన్నారు. తప్పు చేయలేదని చెప్పే వారు విచారణను ఎదుర్కోవడానికి ఎందుకు భయపడుతున్నారని ప్రశ్నించారు. సొసైటీ సొమ్ము దుర్వినియోగానికి సంబంధించిన ఆధారాలు ఉన్నప్పటికీ కక్ష సాధింపుగా ప్రచారం చేస్తున్నారని ఆమె అన్నారు. పోలిరెడ్డి బ్రదర్స్ చేసిన అక్రమాలన్నీ సొసైటీ పుస్తకాలలో నమోదై ఉన్నాయని తెలిపారు. తప్పు చేసిన వారు ఎవరైనా చట్టం ముందు నిలబడి శిక్ష అనుభవించాల్సిందేనని బీరం శిరీష స్పష్టం చేశారు. ఈ విషయంపై ఇప్పటికే పోలీసులకు ఆధారాలతో ఫిర్యాదు చేసినట్లు ఆమె తెలిపారు.

## సైడ్ కాలువ వేసిన ఉపయోగం లేదు

**మైదుకూరు, మార్చి 15, ప్రభాతవార్త:**
మైదుకూరు పట్టణంలోని కడప రోడ్డు 8వ వార్డు నందు శారద స్కూల్ ఏరియా సందులో నూతనంగా సైడ్ కాలువల వేసిన ఉపయోగం లేదని ప్రజలు ఆరోపించారు.. సీసీ రోడ్డు మీద పడిన నీరు ఇళ్లలో ఉన్న అపరిశుభ్రమైన, మురుగునీరు సైడ్ కాలువల ద్వారా ముందుకు పోవడం లేదన్నారు. సైడ్ కాలవల్లో మురుగునీరు నిలువ కావడం వల్ల ఆ ఏరియా వాసులకు కంపు కొడుతూ దోమలు విపరీతంగా పెరిగాయని తెలియజేశారు.సైడ్ కాలువ చేసిన కాంట్రాక్టర్ తప్పిదంతో సైడ్ కాలువ నిర్మించినా నీరు పారకపోవడానికి ప్రధాన కారణం తప్పుగా డిజైన్ చేసిన కాలువ వాలు, అశాస్త్రీయమైన నిర్మాణం,సరైన పర్యవేక్షణ లేకపోవడం,నీరు నిలిచిపోయి మురుగు సమస్యలకు దారితీస్తోంది. కాలువ నిర్మాణంలో సరైన ఖిగ్రేడ్ఖి లేదా వాలు లేకపోతే నీరు నిలిచిపోతుంది. కాలువ నిర్వహణలో లోపాలు, కాలువ చివరన నీరు బయటకు పోయేలా చేయకుండా కాంట్రాక్టర్ నిర్లక్ష్యం.అధికారుల పర్యవేక్షణ నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుంది.ఈ సమస్యలను నివారించడానికి నిర్మాణ సమయంలోనే నాణ్యతను పర్యవేక్షించడం చాలా అవసరం.

## బద్వేలు, ఉమ్మడి కడప జిల్లా సంఘంగా ఏర్పడి సామాజిక వర్గ అభివృద్ధికి తోడ్పడుదాం

**కాకతీయసేవా రాష్ట్ర సమాఖ్య ప్రధాన కార్యదర్శిబెజవాడ వెంకట్రావు**





**బద్వేల్ అర్బన్ మార్చి 15 ప్రభాతవార్త:**
సామాజిక వర్గంలోని పేదల అభివృద్ధి కోసం సంఘంగా ఏర్పడి సేవ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆంధ్రప్రదేశ్ కాకతీయ సేవా సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ బెజవాడ వెంకటరావు చెప్పారు. ఆదివారం బద్వేలు ప్రాంత కమ్మ సోదర సోదరీమణుల ఆత్మీయ సమావేశం పోరుమామిళ్ల రోడ్డులోని సాయి ఫంక్షన్ హాల్ లో పెద్దినేని కొండయ్య నాయుడు అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన వెంకట్రావు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మన సంఘాల ద్వారా గత సంవత్సరం సుమారు 7 కోట్ల పైన పేద పిల్లలకు స్కాలర్షిప్ల రూపంలో ఇచ్చిన చరిత్ర మనదేనని దానిలో 25 మిగిలిన సామాజిక వర్గ పిల్లలకు కూడా ఇచ్చామని చెప్పారు. అలాగే వ్యవసాయ సదస్సులు, బ్లడ్ డొనేషన్ క్యాంపులు విరివిగా చేశామన్నారు. రాష్ట్ర సమాఖ్య ఆధ్వర్యంలో ఎక్కడైతే సంఘాలు లేవో ఆయా ప్రాంతాలలో అందరినీ ఒకచోటకు చేర్చి సంఘంగా ఏర్పాటు చేస్తూ సేవా కార్యక్రమాల వైపు మళ్ళిస్తున్నామని చెప్పారు. మనమంతా సమిష్టిగా ఉంటేనే ఒకరికి ఒకరు సహకరించుకుంటూ అభివృద్ధి చెందొచ్చని ప్రత్యేకంగా పేద పిల్లల విద్యపై ప్రత్యేకమైన దృష్టి పెట్టి మన సంఘాలన్నీ పనిచేస్తున్నాయన్నారు. బద్వేలు నియోజకవర్గానికి నూతన కమిటీ అధ్యక్షులుగా పోరుమామిళ్ళకు చెందిన గుర్రం పుల్లప నాయుడు, కార్యదర్శిగా పెద్దినేని కొండయ్య నాయుడు లను 9 మందితో ఏకగ్రీవంగా కమిటీ ఎంపిక చేశారు. త్వరలో ఒక సమావేశం పెట్టుకొని ముందుకు వెళదామని నిర్ణయించారు. ఇంకా ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమాఖ్య కార్యదర్శులు వెలగా కోటేశ్వరరావు, తమ్మినేని రమేష్, సంయుక్త కార్యదర్శి పర్చూరు శ్రీనివాసరావు, ప్రకాశం జిల్లా సమాఖ్య సభ్యులు ముప్పవరపు వెంకట్రావు, బ్రహ్మంగారి మఠం కమ్మ సంఘం అధ్యక్షులు గద్దె కాశయ్య తదితరులు పాల్గొన్నారు.

# వివేకా హత్య కేసులో దోషులకు శిక్ష తప్పదు

**సునీతమ్మ పోరాటం న్యాయం సాధించే వరకు ఆగదు**

**సుప్రీం కోర్టు సూచనల మేరకు త్వరలో ట్రయల్ ప్రారంభం**

**నియోజక వర్గం ఇంచార్జి బిటెక్ రవి**



**పులివెందుల, మార్చి 15, ప్రభాత వార్త :**
మాజీ మంత్రి వైయస్ వివకా నంద రెడ్డి హత్య కేసులో నిజమైన దోషులు ఎవరైనా సరే చివరికి శిక్ష తప్పదని టీడీపీ నాయకుడు బీటెక్ రవి అన్నారు. దేవుడు ఉన్నాడని, కర్మ సిద్ధాంతం ప్రకారం ఈ దారుణ ఘటనకు సంబంధం ఉన్న వారు ఎవరూ తప్పించు కోలేరని పేర్కొన్నారు. పులివెందుల చరిత్రలో వివేకానంద రెడ్డి హత్య అత్యంత దారుణమైన మరియు బాధాకరమైన సంఘటనగా నిలిచిపోయింద న్నారు. చేతిలో వ్యవస్థలు, డబ్బులు ఉండి తాత్కాలి కంగా శిక్ష నుంచి తప్పించుకు నే ప్రయత్నాలు చేయవచ్చే మో గానీ, ఈ హత్యకు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా సంబంధం ఉన్న వారు చివరకు న్యాయం ముందు నిలబడాల్సిందేనని ఆయన వ్యాఖ్యానించారు.సొంత ఇంట్లో నమ్మించి చేసిన ఈ హత్య నమ్మకద్రోహానికి నిదర్శనమని బీటెక్ రవి ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి ఘోర ఘటనలో దోషులు ఎవరైనా సరే కర్మ ఫలితాన్ని తప్పించుకోలేరని స్పష్టం చేశారు.అలాగే, వివేకానంద రెడ్డి కుమార్తె వైయస్ సునీత రెడ్డి చేస్తున్న పోరాటాన్ని ఆయన ప్రశంసించారు. ఆమె ధైర్యం చూసి “మాకు ఇలాంటి కూతురు ఎందుకు లేదు” అని ప్రతి ఒక్కరూ అనుకునే స్థాయిలో ఆమె పోరాటం సాగుతోందన్నారు. ఈ పోరాటం ఫలితంగా ఆ కుటుంబానికి తప్పకుండా న్యాయం జరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. వివేకానంద రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా విలేకరులు అడిగిన ప్రశ్నలకు సమాధానంగా బీటెక్ రవి మాట్లాడుతూ, సుప్రీం కోర్టు సూచనల మేరకు కింది కోర్టులో నాలుగు వారాల్లో అన్ని ప్రక్రియలు పూర్తి చేసి ట్రయల్ ప్రారంభించాలని ఆదేశాలు వచ్చినట్లు తెలిపారు. న్యాయస్థానం ఆదేశాలను గౌరవిస్తూ నిజమైన దోషులకు చట్టపరంగా శిక్ష పడేలా పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తొండూరు మండల ఇంచార్జి మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ వీర గంగమ్మ జాతర

**భక్తులను ఆకట్టుకున్న ఎద్దుల బండలాగుడు పోటీలు**

**పోటీలను ప్రారంభించిన నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్**



**ఒంటిమిట్ట, మార్చి 15 ప్రభాతవార్త:**
ఒంటిమిట్ట మండలం సాలాబాద్, మలకాటపల్లె గ్రామాల సరిహద్దుల్లో వెలసిన వీర గంగమ్మ తల్లికి ఆ గ్రామాల ప్రజలు ఆదివారం జాతర నిర్వహించడం జరిగింది. ముందుగా అర్చకులు అమ్మవారికి పంచామృత అభిషేకాలు నిర్వహించి నూతన వస్త్రాలతో అలంకరించడం జరిగింది. ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్తుల ఆహ్వానం మేరకు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ చమర్తి. జగన్మోహన్ రాజు రావడం జరిగింది. ఈ సందర్భంగా ఆయనకు బాణాసంచాలతో, పూలదండలతో, డప్పులతో ఆహ్వానం పలికారు. ఆయన జాతరలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. నిర్వాహకులు బండలాగుడు పోటీలు నిర్వహించారు. పూజలు చేసి టెంకాయ కొట్టి బండలాగుడు పోటీలను ఇంచార్జ్ ప్రారంభించడం జరిగింది. ఈ పోటీలలో గెలుపొందిన వృషభరాజముల యజమానులకు బహుమతులు ప్రధానం చేశారు. అమ్మవారి జాతర కార్యక్రమానికి ఇరు గ్రామాల ప్రజలే కాకుండా మండలానికి చెందిన గ్రామాల ప్రజలు తరలివచ్చి పూజలు నిర్వహించి పోటీలలో పాల్గొన్నారు. ఈ పోటీలు గ్రామస్తులకు కనుల విందు చేశాయి. జాతరకు వచ్చిన భక్తులకు నిర్వాహకులు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట జడ్పిటిసి సభ్యుడు అడ్డలూరి. ముద్దుకృష్ణారెడ్డి, ఏవన్ కాంట్రాక్టర్ వెంకటరమణ, మండల టిడిపి అధ్యక్షుడు గజ్జల. నర్సింహారెడ్డి, డాక్టర్ నేలటూరి .మధుసూదన్ రెడ్డి, బెస్త పల్లె వెంకటరమణ ఇతరులు పాల్గొన్నారు.

# సైకో పైలట్ అరెస్ట్

**మద్యానికి బానిసై భార్యకు నరకం**

**మన్నూరు సిఐ లింగప్ప వెల్లడి**



**రాజంపేట, మార్చి15 ప్రభాతవార్త**
రైల్వేలో లోకో పైలెట్‌గా పనిచేస్తూ కళ్ళెదుటే భార్య ఉరివేసుకొని ఆత్మ హత్య చేసుకుంటున్నా కాపాడాల్సింది పోయి ప్రోత్సహించారని, ఆత్మ హత్యకు ప్రేరేపించాడని మనూరు సిఐ ఎం. లింగప్ప వెల్లడించారు. కృష్ణవేణి ఆత్మహత్య చేసుకున్న సమయంలో భర్త శ్రీరామ్ శ్రీనివాస్ వెటకారంగా ఇలా చేసుకోవాలి అలా చేసుకోవాలని చెబుతున్న వీడియో రాష్ట్ర వ్యాప్తంగా సామాజిక మాధ్యమాలలో పెద్ద ఎత్తున వైరల్ అయిన విషయం తెలిసిందే. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మన్నూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని బోయనపల్లిలో జరిగిన కృష్ణవేణి మృతి కేసులో ఆమె భర్త శ్రీరామ్ శ్రీనివాసులును అరెస్ట్ చేసినట్లు తెలిపారు. భార్య ఆత్మహత్య చేసుకునేటప్పుడు వీడియో కూడా తీశారని పేర్కొన్నారు. మద్యానికి బానిసై కృష్ణవేణినీ వేధించారని పేర్కొన్నారు.ఆమె ఉరివేసుకుంటున్న దృశ్యాన్ని సెల్‌ఫోన్‌లో వీడియో తీస్తూ చనిపోవాలని ప్రేరేపించినట్లు విచారణలో తేలిందని అన్నారు.సెక్షన్ 108 బి ఎన్ ఎస్ కింద కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించామన్నారు. కృష్ణవేణి ఆత్మహత్య చేసుకునేందుకు ప్రయత్నిస్తున్న కృష్ణవేణి ఫోటో కూడా వార్తకు దొరికింది.

## ఘనంగా 112 వ శ్రీ నారాయణరెడ్డి స్వామి ఆరాధన మహోత్సవములు



**బ్రహ్మంగారిమఠం, మార్చి 15, ప్రభాతవార్త**
జగద్గురు శ్రీ మద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్ర స్వాముల వారు నడయాడిన ప్రాంతం బ్రహ్మంగారిమఠంలో బ్రహ్మ సాగర్ సమీపమున వెలసిన శ్రీ అవధూత నారాయణరెడ్డి యోగేంద్ర స్వాములవారి 112 వ ఆరాధన మహోత్సవములు అంగరంగ వైభవంగ నిర్వహించామని దేవస్థానం నిర్వాహకులు తెలిపారు. స్వాములవారి ఆరాధన మహోత్సవములు ఆదివారం ఉదయం నుంచే స్వామి వారికి పూజలు అభిషేకాలు హోమాలు పుష్పాలంకరణ చేశారు.శ్రీఅవధూత నారాయణరెడ్డి యోగేంద్ర స్వాములవారి దర్శనానికి వచ్చిన భక్తులకు ప్రత్యేక క్యూ లైన్ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం నాలుగు గంటలకు వివిధ కార్యక్రమంలో పాటి సాంస్కృతిక కార్యక్రమాలు కోలాటాలు భజన బృందములు వారిచే గొప్ప భజన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బొమ్మ శివ నారాయణ రెడ్డి అలాగే ట్రస్ట్ సభ్యులు బొమ్ము ప్రతాప సింహారెడ్డి, బొమ్ము కృష్ణారెడ్డి, శ్రీ బొమ్ము విజయభాస్కర్ రెడ్డి, బొమ్ము ఉపేంద్రనాథరెడ్డి, బొమ్ము రామ మోహన్ రెడ్డి, బొమ్ము గోపాల్ రెడ్డి, శ్రీయపు బలరామిరెడ్డి, అయ్యప్ప రెడ్డి శ్రీనివాసరెడ్డి తదితరులు ఉన్నారు.

## 1 వ తారీఖు నుండి పాలీసెట్ ప్రవేశాలకు ఉచిత కోచింగ్

**కరపత్రాలు విడుదల చేసిన ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం**




**పులివెందుల మార్చి 15 ప్రభాత వార్త :**
10 వ తరగతి పరీక్షలు అనంతరం ప్రభుత్వం నిర్వహించే పాలీసెట్, ఏపీ ఆర్ జేసీ 26 ప్రవేశ పరీక్షలకు గత 17 సంవత్సరాలు స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం చే నిర్వహించే ఉచిత కోచింగ్ ఏప్రిల్ 1 నుండి పట్టణం లోని పాత సత్రం పాఠశాలలో ఉచిత శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం తెలిపారు. ఆదివారం శిక్షణా తరగతుల కరపత్రాలు స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం వెంకటనారాయణ,ఓబుల్ రెడ్డి,గురుప్రతాప్ రెడ్డి, సుబ్బారెడ్డి, క్రిష్ణారెడ్డి, మహేశ్వర్ రెడ్డి, అమర్ నాథ్ రెడ్డి,నరేంద్ర గుప్తా,శేష మహేశ్వరమ్మ, శ్రీదేవి, రామ్ మోహన్ రెడ్డి,సుబ్బిరెడ్డి, భాస్కర్ రెడ్డి, విజయానందన్ రెడ్డి,నాగార్జున రెడ్డి,వీర భాస్కర్,జాకీర్, శివ గంగాధర్ రెడ్డి,సేవాసమితి అధ్యక్షులు రాజు ల చేతులమీదుగా కరపత్రాలు విడుదల చేశారు.

**CHANGE OF NAME**
★ I, Cheppali Shabbir Hussen, S/o. Hussain Peera, resident of H. No. 6/570-B, Jandamanu Street, Nandimandalam Village, Kadapa District, Andhra Pradesh 516218, hereby declare that the name of my minor son Shaik Azeez Ahmad, Date of Birth 19.09.2015, (10 years 5 months) has been changed to CHEPPALI BABA FHAKRUDDIN for all purposes. Henceforth, he shall be known and called as CHEPPALI BABA FHAKRUDDIN.

# శనగ కొనుగోలు కేంద్రంలో చేసేది ముమ్మాటికి అక్రమ వసూళ్లే

### మాజీ ఎమ్మెల్యే వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాదరెడ్డి

ప్రొద్దుటూరు మార్చి 15 ప్రభాతవార్త

ప్రొద్దుటూరు మార్కెట్ యార్డులో రాష్ట్ర ప్రభుత్వం నెలకొల్పిన శనగల కొనుగోలు కేంద్రంలో రైతుల నుండి అదనంగా వసూలు ముమ్మాటికి అక్రమమని మాజీ ఎమ్మెల్యే వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాదరెడ్డి మండిపడ్డారు. ఆదివారం తన నివాసంలో విలేకరులతో మాట్లాడుతూ ఒక క్వింటాలు శనగలపై ఖర్చుల నిమిత్తం రూ.45 వసూలు చేయాల్సి ఉండగా టిడిపి నాయకుల అండతో రైతులను దోచుకుంటున్నారని విమర్శించారు. అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలన్న సదుద్దేశంతో శనగల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తే ప్రతిరోజు దళారుల నుండి వచ్చిన శనగలను కొనుగోలు చేయడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. దళారుల నుండి కొనుగోలు చేసే శనగలు కొనుగోలు చేయడంలో అవినీతి దాగి ఉందని ఆరోపించారు. అంతేకాకుండా ఒక్కొక్క 50 కిలోల శనగల సంచికి 600 గ్రాములు అదనంగా తీసుకోవాల్సి ఉండగా రెండు కేజీలు మూడు కేజీలు తీసుకుంటున్నారని ఇదేమిటని ప్రశ్నిస్తే గ్రేడింగ్ పేరుతో శనగలు దోచేస్తున్నారని విమర్శించారు. దీని వెనక ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి ఆయన తనయుడు నంద్యాల కొండారెడ్డి ఉన్నారని వారికి కూడా ఈ అవినీతి ముడుపులు అందుతున్నాయని ఆరోపించారు. ఇప్పటికైనా తక్షణం అక్రమ వసూళ్లను అరికట్టేలా అధికారులు చర్యలు తీసుకోవాలని లేదంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మార్కెట్ యార్డ్ చేరుకొని రైతుల కోసం పోరాటం చేస్తుందని ఆయన హెచ్చరించారు.

**కూటమి పాలనలో మత్తు పదార్థాలకు నిలయమైన ఏపీ**

కూటమి పాలనలో రాష్ట్రాన్ని గంజాయి డ్రగ్స్ లాంటి మత్తుపదార్థాలకు నిల



యమైందని రాచమల్లు శివప్రసాదరెడ్డి ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వంలోని ఎమ్మెల్యేలు ఎంపీలు మరియు వారి కుటుంబ సభ్యులే మత్తు పదార్థాలకు అలవాటు పడి రాష్ట్రాన్ని మత్తు పదార్థాల కేంద్రంగా తయారు చేశారని విమర్శించారు. ఇటీవల జమ్మలమడుగు ఎమ్మెల్యే తనయుడు మత్తు పదార్థాలు వినియోగిస్తు పోలీసులకు పట్టుబడగా ఇటీవల మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ తనయుడు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ యాదవ్ డ్రగ్స్ వాడుతూ పోలీసులకు పట్టు పడ్డారని గుర్తు చేశారు. నిత్యం రాష్ట్రంలో గంజాయి తదితర మత్తుపదార్థాలు వాడకం వల్ల యువత పెడ ద్రోవ పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. యువతను మత్తు పదార్థాలకు అలవాటు చేసి రాష్ట్ర భవిష్యత్తును నాశనం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కళ్లు తెరిచి మత్తు పదార్థాల సరఫరాను వాడకాన్ని అరికట్టి యువతను కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జడ్పీ వైస్ చైర్మన్ జేస్టాది శారద మున్సిపల్ చైర్పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి మండల అధ్యక్షులు సానబోయిన శేఖర్ యాదవ్, రాజుపాలెం మండల రైతులు రమణారెడ్డి గురువిరెడ్డి, కౌన్సిలర్లు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## ముగిసిన ప్రశిక్షణ కార్యక్రమం నిర్వహణ

బద్వేలు, మార్చి 15 , ప్రభాతవార్త

బద్వేల్ రూరల్ మండలంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ మండల ప్రశిక్షణ కార్యక్రమం ఆదివారంతో ముగిసింది. ఈ కార్యక్రమంలో పార్టీ పటిష్టత, కార్యకర్తలకు పార్టీ సిద్ధాంతాలు, సంస్థాగత నిర్మాణం మరియు కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడం తదితర అంశాల తో కార్యక్రమాన్ని నిర్వహించారు. బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉట్టి శ్రీనివాసులు, జిల్లా ఉపాధ్యక్షులు గజ్జల రామకృష్ణారెడ్డి, తిప్పలూరు రామ సుబ్బారెడ్డి, మాచునూరు సుబ్బరాయుడు ముఖ్య వక్తలుగా పాల్గొన్నారు. వారు బీజేపీ పార్టీ ఆవిర్భావం, పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ఆలోచనలు, పార్టీ సిద్ధాంతాలు, అలాగే కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల గురించి కార్యకర్తలకు విపులంగా వివరించారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి బొమ్మన విజయ్,జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు అన్నపురెడ్డి అశోక్ కుమార్ రెడ్డి, బద్వేల్ రూరల్ మండల అధ్యక్షుడు నాగిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి మరియు ఇతర సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## రంజాన్ కానుకగా వస్త్రాల పంపిణీ



పెద్దమండెం మార్చి 15 ప్రభాతవార్త

తంబళ్లపల్లె నియోజకవర్గంలోని 120 మసీదులకు నాలుగు సంవత్సరాలుగా ప్రతిఏటా మసీదుల్లోని మోల్వి లు అజరతులు మోజన్ లు ముజాఫర్లకు ఎమ్మెల్యే ద్వారకనాథ రెడ్డి ఆధ్వర్యంలో వస్త్రాలను పంపిణీ చేయడం జరుగుతుందని ముస్లిం నాయకులు షబ్బీర్ అహ్మద్ తెలిపారు ఈ సందర్భంగా ఆదివారం పెద్దమండెంలోని మసీదులో హజరత్‌లకు వస్త్రాలు పంపిణీ చేయడం జరిగింది అలాగే ఉపవాస దీక్షలో ఉన్న వారికి ఖర్జూరాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ప్రతి సంవత్సరం నష్టాలు పంపిణీ చేయడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పూర్ణ చంద్రక రమేష్ సర్పంచ్ భాష వర్ఫ్ బోర్డ్ మాజీ వైస్ చైర్మన్ రషీదా మైనార్టీ నాయకులు రెడ్డి ఖాన్ మోలా ఎంపీటీసీ జయరాం కోఆప్షన్ నెంబర్ ఖాదర్ వలీ మైనార్టీ సోదరులు పాల్గొన్నారు.

## ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా



కాశినాయన మార్చ్ 15 ప్రభాతవార్త:

మండల అధ్యక్షుడు గుండం హనుమంతు రెడ్డి ఆధ్వర్యంలో 30 పేద కుటుంబాలకు రంజాన్ తోపా పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో శి. జగన్ మోహన్‌రెడ్డి, నాగారెడ్డి. పిచ్చిరెడ్డి, గుండం. వెంకటేశ్వర్లు రెడ్డి, బి.సుబ్బారెడ్డి, రాజారెడ్డి, శ్రీనివాసులు, చిన్నవలి మహమ్మద్ నబీ లాలూ భాష అజ్మీర్ భాష తదితర YSRCP నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## అన్నదాన కార్యక్రమం



వృద్ధాశ్రమంలో కేక్ కట్ చేసి పంపిణీ చేస్తున్న దృశ్యం

పీలేరు మార్చి 15 ప్రభాతవార్త:

పీలేరు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్ర రెడ్డి తనయుడు యువ నేత చింతల సాయి కృష్ణారెడ్డి జన్మదినం సందర్భంగా కలికిరిలో సర్వోదయ వృద్ధాశ్రమంలో ఆదివారం ఉదయం అన్నదాన కార్యక్రమం ఘనంగా జరిగింది. చింతల సాయి కృష్ణారెడ్డి టీం గుర్రం భాను ప్రకాష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కేక్ కట్ చేసి, అన్నదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, చింతల సాయి కృష్ణారెడ్డి జన్మదినం సందర్భంగా, ఆయనకు ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలు, మరియు రాజకీయ అన్నత పదవులు అధిరోహించాలని కోరుకుంటున్నాము. ఆయన భవిష్యత్తు మరింత ప్రకాశవంతంగా ఉండాలని, సమాజానికి సేవ చేయడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలని, మరియు ఆయన కలలు, ఆశయాలు నెరవేరాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము. పాల్గొన్నవారు వైఎస్ఆర్సిపి యువ నాయకులు సునీల్ రెడ్డి ,విద్యార్థి విభాగం అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షులు మలతోటి నరేష్ వైఎస్ఆర్సిపి నాయకులు హేమంత్, ఏకాంబరం, సుబ్బు, సుధీర్, లారెన్స్, చందు, శివంగ్, గణేష్, లిల్లీత్, ఆకాష్, కరీం తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా చైర్మన్‌గా బత్తల పవన్ నియామకం..



కడప కార్పొరేషన్ మార్చి 15 ప్రభాతవార్త:

బిజెపి పార్టీకి తను చేసిన సేవలు గుర్తించి నేచర్ వెల్ఫేర్ కౌన్సిల్ కడప జిల్లా చైర్మన్‌గా బత్తల పవన్ కుమార్ నియమితులయ్యారు. ఈ నియామకానికి సహకరించిన బిజెపి మాజీ రాష్ట్ర అధ్యక్షులు, ప్రస్తుత ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ఆంధ్రప్రదేశ్ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బి ఎన్ మాధవ్, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్, రాష్ట్ర అధికార ప్రతినిధి, ఏపీ మార్క్ ఫెడ్ డైరెక్టర్ వంగల శశిభూషణ్ రెడ్డి, బిజెపి కడప జిల్లా అధ్యక్షులు జంగిటి వెంకటసుబ్బారెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. నాకు ఇచ్చిన ఈ పదవిని సాయశక్తుల, శక్తివంతన లేకుండా పనిచేస్తానని తెలిపారు. కడప జిల్లా పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేస్తానని చెప్పారు.

## పన్నులు చెల్లించి అభివృద్ధికి సహకరించండి

ముద్దనూరు,మార్చి15 ప్రభాతవార్త:



మండల పరిధిలోని ఇంటి యజమానులు గ్రామ పంచాయతీలకు చెల్లించాల్సిన పన్నులు సకాలంలో చెల్లించి గ్రామాల ప్రజలు అభివృద్ధికి తోడ్పడాలని ఆదివారం మండల ఈ ఓ పి ఆర్డి వీరభద్రుడు ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యదర్శులు గడప గడపకు వెళ్లి పన్ను చెల్లింపు కార్యక్రమం చేపట్టినట్లు పేర్కొన్నారు.

## మాచుపల్లి గంగమ్మ జాతరకు హాజరైన చమర్తి

సిద్ధవటం, మార్చి 15 ప్రభాతవార్త:

మాచు పల్లె గంగమ్మ జాతర కు రాజంపేట నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు మండలంలోని మాచుపల్లి, శాంతినగర్ గ్రామాల్లో వెలసిన గ్రామ దేవత గంగమ్మ మహోత్సవమునకు టిడిపి నేతలు, నియోజకవర్గ రైతు విభాగపు కార్యదర్శి మల్లు వెంకటసుబ్బారెడ్డి పిలుపుమేరకు ఆదివారం విందులో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఇంచార్జ్ చమ్మర్తి జగన్మోహన్ రాజు మాట్లాడుతూ సకాలంలో వర్షాలు పడి రైతు కుటుంబాలు పంట పొలాల్లో అధిక దిగుబడి రావాలని అమ్మవారిని వేడుకున్నా అని తెలిపారు ఈ కార్యక్రమంలో సింగిల్ విండో మాజీ చైర్మన్ జ్యోతి జగదీశ్వర్ రెడ్డి టిడిపి మండల అధ్యక్షులు రాజశేఖర్ యాదవ్, రాష్ట్ర దూదేకుల సంక్షేమ ఫైనాన్స్ డైరెక్టర్ డాక్టర్ వీరభద్రుడు, సింగిల్ విండో అధ్యక్షులు దశరథ నాయుడు పార్లమెంట్ ఉపాధ్యక్షులు నాగ ముని రెడ్డి మండల క్లస్టర్ ఇంచార్జ్ రాజా నాయుడు కో కన్వీనర్ శంకర్ రెడ్డి మాజీ మార్కెట్ చైర్మన్ సయ్యద్ జవహర్ బాషా నిత్యపూజకోన ఆలయ చైర్మన్ రాజేంద్రప్రసాద్ యాదవ్ తెలుగు మహిళ అధ్యక్షురాలు కోటపాటి సుబ్బమ్మ మాజీ జెడ్పీటీసీ సభ్యుడు చలమయ్య యాదవ్, నాగభూషణం, అయ్యప్ప నాయుడు, అక్కి శెట్టిమణి, పార్ల శ్రీనివాసులు, గాలి సుబ్బయ్య తదితర మండల టిడిపి నేతలు పాల్గొన్నారు మండల ఎస్సై హారిక ఆధ్వర్యంలో పటిష్టమైన పోలీస్ ఏర్పాటు చేశారు.



## ఉచిత కంటి, ఎముకల వైద్య శిబిరం

సిద్ధవటం మార్చి 15 ప్రభాతవార్త:



మండలంలోని మాధవరం1 గ్రామ పంచాయతీ పరిధిలోని వెంకటేశ్వరాపురం గ్రామంలో ఆదివారం సి.యస్.ఆర్ హాస్పిటల్ కడప వారి ఆద్వర్యంలో ఉచిత కంటి, ఎముకల (ఆర్థో) వైద్య శిబిరం నిర్వహించారు. జె.యస్ మెడికల్ స్టోర్ మరియు డాక్టర్ లక్ష్మీనారాయణ హాస్పిటల్ ప్రాంగణంలో సి.యస్.ఆర్ హాస్పిటల్ ఆద్వర్యంలో జరిగిన ఈ శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఈ శిబిరంలో కంటి వైద్య నిపుణులు డాక్టర్ ఎం. హిమబిందు, ఎముకల వ్యాధి నిపుణులు డాక్టర్ వై. శ్రావణ్ రెడ్డి సుమారు 100 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. అనంతరం వైద్య సేవలు అందించిన డాక్టర్లను ఆయన శాలువాతో ఘనంగా సత్కరించి స్దానిక డాక్టర్ భవనాశి లక్ష్మి నారయణ శాంతి హెల్త్ కేర్ వారి సేవలను కొనియాడుతూ.. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో నిర్వహించాలని నిరుపేదలకు వైద్యం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాధవరం1 పంచాయతీ పరిధిలోని వివిధ గ్రామాల ప్రజలు పాల్గొని వైద్య సేవలను వినియోగించుకున్నారు.

## ఘనంగా కాన్షీరామ్ జయంతి



మదనపల్లి మార్చి 15 ప్రభాతవార్త

పీడితవర్గ విముక్తి సిద్ధాంత కర్త, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కలలుగన్న, ప్రబుద్ధ భారత్ నిర్మాణమే లక్ష్యంగా తుదిశ్వాస వరకూ అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప రాజకీయ విప్లవ యోధుడు కాన్షిరామ్ అని, విడుదలై చిరుతైగల్ కట్చి (వి.సి.కె పార్టీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పీటీయం శివప్రసాద్ స్పష్టం చేశారు. కాన్షిరామ్ కాన్షీరామ్ జయంతిని పురస్కరించుకొని ఆదివారం స్థానిక బెంగళూరు రోడ్డులోని కాలనీగేట్ అంబేడ్కర్ విగ్రహం వద్ద ఘనంగా వేడుకలు జరిగాయి. వీసీకే పార్టీ భారతీయ అంబేద్కర్ సేన (బాస్) సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో శివప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా కాన్షీరామ్ చిత్రపటానికి పుష్పాలు సమర్పించి, ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం శివప్రసాద్ మాట్లాడుతూ సోషల్ ఇంజనీరింగ్ ద్వారా బహుజన కులాల్ని ఏకం చేసి, బహుజనులకు స్వతంత్ర రాజకీయ అధికారం అప్పజెప్పిన సామాజిక శాస్త్రవేత్తగా, కాన్షీరామ్ అమలు చేసిన రాజకీయ విప్లవ కార్యాచరణను వివరించారు. అధికారంలో అన్ని వర్గాల భాగస్వామ్యం ఉండాలని, అప్పుడే దేశం సర్వతోముఖాభివృద్ధిని సాధించగలదని, అంబేడ్కర్, కాన్షీరామ్ లు ఇదే చెప్పారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత డిప్యూటీ జైలర్ బి. లక్ష్మీనారాయణ, ఉద్యోగ విభాగం నాయకుడు చిన్నప్ప, వీసీకే, బాస్ పట్టణ అధ్యక్షులు బురుజు రెడ్డిప్రసాద్, వై. గంగాధర్ లతోపాటు స్థానిక నాయకులు జి.వి. రమణ, దేగాని రమణ, జి. గంగులప్ప, బండకోట రవి, రవిశంకర్, తలారి కృష్ణ, జనార్దన్, సచిన్, రాయల్ సూరీ, చాట్ల కళ్యాణ్, సయ్యద్ బాషా, నారాయణ, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## మనస్థాపంతో మహిళ ఆత్మహత్య

ముద్దనూరు,మార్చి15 ప్రభాతవార్త:

పట్టణ పరిధిలోని యానాది కాలనీలో నివాసం ఉంటున్న సుశీల తండ్రి పేరు మీద కడప పట్టణంలో ఉన్న ఓ ఇంటి విషయంలో చెల్లెలు, అక్క తరచూ గొడవ పడుతూ ఉండేవారని ఇంటి విషయంపై అక్క సుశీల కొద్దిరోజులుగా మనస్థాపం చెంది శనివారం నాడు డిఎన్ పల్లె తోట దగ్గర ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుని మృతి చెందినట్లు ఏఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జమ్మలమడుగు ప్రభుత్వ వైద్యశాలకు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## విద్యార్థిని ఫాతిమాకు ఎమ్మెల్యే అభినందనలు

పీలేరు , మార్చి 15 ప్రభాతవార్త:

అఖిలభారత సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్షలో కలికిరి మండలం, మహల్ కు చెందిన విద్యార్థిని షేక్ ఫూల్ మన్వా ఫాతిమా ప్రతిభ కనబరిచి అర్హత సాధించడం పట్ల పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి అభినందనలు తెలిపారు. మహల్ కు చెందిన ఫాతిమా ఇటీవల నిర్వహించిన ఆల్ ఇండియా సైనిక్ స్కూల్స్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్‌లో మొత్తం 300 మార్కులకు గాను 196 మార్కులు సాధించి ప్రతిభ చూపింది. ఆమె భాషలో 26, గణితంలో 108, ఇంటెలిజెన్స్‌లో 36, జనరల్ నాలెడ్జ్‌లో 26 మార్కులు సాధించి పరీక్షలో ఉత్తీర్ణత సాధించింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ చిన్న వయసులోనే ఫాతిమా ఇంత మంచి ప్రతిభ కనబరచడం గర్వకారణమని అన్నారు. భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ విద్యార్థినికి మరియు ఆమె తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదివితే సైనిక్ స్కూల్స్ వంటి ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థల్లో చేరి దేశ సేవకు మార్గం సుగమమవుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కలకడ పర్యటనలో ఉన్న ఎమ్మెల్యేను ఫాతిమా తల్లిదండ్రులు మరియు కలకడలోని ఆక్స్ఫర్డ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ అక్రంబాష మర్యాదపూర్వకంగా కలిసి విద్యార్థిని సాధించిన విజయంపై వివరించారు. ఈ సందర్భంగా ఫాతిమాకు మార్గనిర్దేశం చేసిన ఆక్స్ఫర్డ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్, బోధనా సిబ్బంది మరియు ఆమె తల్లిదండ్రులను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు.



ఫాతిమాను అభినందిస్తున్న ఎమ్మెల్యే

## సంస్కారం లేనిదే సహకారం లేదు : జాతీయ కార్యదర్శి శ్రీనివాసరావు

మదనపల్లి మార్చి 15 ప్రభాతవార్త

సంస్కారం లేనిదే సహకారం లేదు, సహకారం లేనిదే అభివృద్ధి లేదుని జాతీయ కార్యదర్శి శ్రీనివాసరావు తెలిపారు.సహకార వ్యవస్థ బలోపేతానికి సహకార భారతీ కృషి మదనపల్లెలో సమావేశం నిర్వహించారు.మదనపల్లె మండలం, కోళ్లబైలు పంచాయతీ, అమ్మచెరువుమిట్టలో ఉన్న వెలుగు స్వచ్ఛంద సేవా సంస్థలో ఆంధ్రప్రదేశ్ సహకార భారతీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి విజయవాడ నుండి సహకార భారతీ జాతీయ కార్యదర్శి అడ్డూరి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరై సహకార వ్యవస్థ ప్రాముఖ్యతపై విశదీకరించారు. దేశ అభివృద్ధిలో సహకార రంగం కీలక పాత్ర పోషిస్తోందని, గ్రామీణ ప్రజల ఆర్థిక స్వావలంబనకు సహకార సంఘాలు ఎంతో తోడ్పడుతున్నాయన్నారు. రైతులు, కార్మికులు, చిన్న వ్యాపారులు సహకార పద్ధతిని మరింతగా వినియోగించుకుంటే వారి జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీ.టి. కళాశాల కరస్పాండెంట్ మునిరత్నం మాట్లాడుతూ విద్యార్థుల్లో సేవాభావం, సమాజ సేవ పట్ల బాధ్యత, సహకార స్ఫూర్తి పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామ జ్యోతి సొసైటీ డైరెక్టర్ సుభద్ర మాట్లాడుతూ గ్రామీణాభివృద్ధిలో సహకార భావన అత్యంత ముఖ్యమని తెలిపారు. గ్రామాల్లో మహిళల సాధికారత, స్వయం ఉపాధి అవకాశాలు పెరగాలంటే సహకార సంఘాలు కీలక పాత్ర పోషి



అభినందనలు తెలుపుతున్న దృశ్యం

స్తాయన్నారు. సహకార భారతీ రాష్ట్ర కమిటీ సభ్యుడు ఎం. రామ్మోహన్ మాట్లాడుతూ సహకార వ్యవస్థ ద్వారా సమాజంలో పరస్పర సహకారం పెరిగి సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. చేనేత కార్మిక యూనియన్ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు జి. వెంకటేష్, మదనపల్లె చేనేత యూనియన్ నాయకులు శ్రీనివాసులు రెడ్డి, ఓ. భాస్కర్ తదితరులు పాల్గొని చేనేత కార్మికుల సంక్షేమం, వారి సమస్యల పరిష్కారం, సహకార సంఘాల అవసరంపై తమ అభిప్రాయాలను వెల్లడించారు.అనంతరం వెలుగు సంస్థ ఆధ్వర్యంలో కార్యక్రమానికి హాజరైన అతిథులు మరియు పాల్గొన్నవారందరికీ మధ్యాహ్న భోజనాన్ని ఏర్పాటు చేశారు. ధాత్రి ఫౌండేషన్ స్వాతి , ప్రిన్సిపాల్ లీనా కుమారి, వార్డెన్ స్వీటీ, సోషల్ వర్కర్ గీత, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు అభివృద్ధి చెందాలంటే

## 2029లో జగన్మోహన్ రెడ్డి సీఎం కావాలి

### వైసిపి రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి హరి



పీలేరు మార్చి 15 ప్రభాతవార్త:

రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు ప్రగతి పదములో నడవాలంటే కూటమి ప్రభుత్వం చంద్రబాబు నాయుడు పాలన పోవాలి తిరిగి జగన్మోహన్ రెడ్డి 2029లో ముఖ్యమంత్రి అయితేనే ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు అభివృద్ధి చెందుతారని వైసీపీ రాష్ట్ర రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి గా తెలియజేస్తున్నాను కూటమి ప్రభుత్వం ఉన్నంతవరకు ఎస్సీ, ఎస్టీ ,బీసీ, మైనార్టీలు అభివృద్ధి కాలేరని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను ఎన్నికలకు ముందు సూపర్ సిక్స్ పథకాలు ప్రవేశపెట్టి వాటి ద్వారా అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలు మర్చిపోయి హైటెక్ పాలనను కొనసాగిస్తున్న చంద్రబాబు నాయుడుకి 2029 లో ప్రజలందరూ బుద్ధి చెబుతారని తెలియజేస్తున్నాను వాలంటరీలకు ఇచ్చిన హామీ మర్చిపోయినాడు నిరుద్యోగులకు ఇచ్చిన హామీ మర్చిపోయినాడు ఆడబిడ్డ నిధి మర్చిపోయినాడు 50 ఏళ్లకే పింఛన్ ఇస్తానని మర్చిపోయినాడు కేవలం హైటెక్ పాలన కొనసాగిస్తూ తన బడా కార్యకర్తలకు లబ్ధి చేకూర్చున్నాడే తప్ప సామాన్య కార్యకర్తకు ఏమాత్రం లబ్ధి చేకూరలేదని తెలియజేస్తున్నాను. రాష్ట్రంలో కరువుకాటకముతో పేద ప్రజలందరూ కూలీల లేక ఉపాధి లేక దిక్కుతోచని స్థితిలో ఉన్నారు చంద్రబాబు నాయుడు పాలన పోయి 2029లో జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయితేనే పేద ప్రజలు బాగుపడతారని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాము ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి చిన్న ఎల్లప్ప, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి అంజన్నప్ప, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ సదాశివం, మదనపల్లి నియోజకవర్గం అధ్యక్షుడు ప్రసాద్ పీలేరు నియోజకవర్గం అధ్యక్షుడు రాజన్న వెంకటరమణ విజయ్ మోహన్ రమణ పాల్గొన్నారు.

## ముస్లిం మీడియా మిత్రులకు బట్టలు పంపిణీ

పీలేరు మార్చి 15 ప్రభాతవార్త:



బట్టలు పంపిణీ చేస్తున్న దృశ్యం

రంజాన్ పర్వదినం సందర్భంగా బాకరాపేటకు చెందిన మాజీ సింగల్ విండో వైస్ ప్రెసిడెంట్, గౌసియా మస్జీద్ ముతు వల్లి షేక్ షాజహాన్ బాషా పీలేరుకు చెందిన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ముస్లిం జర్నలిస్టులకు ఆయన బట్టలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా సంపాదనలో కొంతమందికి సహాయం చేస్తే సంతృప్తి నిస్తుందని ఆయన ప్రతి సంవత్సరం పండుగకు తమవంతు సేవలు అందిస్తామని రంజాన్ పండుగ సందర్భంగా దానధర్మాలు చేయాలని ఖురాన్ చెబుతుందని ప్రతి ఒక్కరూ సంతోషంగా జరుపుకోవాలని తెలిపారు.

## ఘనంగా పద కవితా పితామహుని వర్ధంతి

ప్రొద్దుటూరు అర్బన్ మార్చి 25 ప్రభాతవార్త:



అన్నమయ్య కళాపీఠం అధ్యక్షుడు హరికథ భాగవతార్ యడవల్లి రమణయ్య ఆధ్వర్యంలో స్థానిక శ్రీరాములపేటలోని ఉపాధ్యాయ సేవా కేంద్రంలో నేడు వాగ్గేయ కారుడు పద కవితా పితామహుడు అన్నమాచార్యుల వారి 523 వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక గౌరవాధ్యక్షులు సంస్కృతి స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి, ఎన్టిఆర్ వైద్య విశ్వ విద్యాలయం పాలక మండలి సభ్యులు డాక్టర్ టిడి వరుణ్ కుమార్ రెడ్డి, మాజీ టీటీడీ బోర్డు సభ్యులు చిప్పగిరి ప్రసాద్, మాజీ శివాలయం చైర్మన్ స్పందన స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు రాంప్రసాద్ రెడ్డి, జిల్లా రచయితల సంఘం కార్యదర్శి జింకా సుబ్రహ్మణ్యం , రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ గజ్జల వెంకటేశ్వర్ రెడ్డి,డాక్టర్ మురుకూటి సూర్యనారాయణ రెడ్డి, విశ్రాంత ఉపాధ్యాయిని సుధారాణిల చేతుల మీదుగా అన్నమయ్య చిత్రపటానికి పూలమాల అలంకరించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తాళ్ళపాక పరిసర వాసులు వితలాచార్య మిత్ర బృందం పాల్గొన్నారు.

## విష ద్రావం తాగి వ్యక్తి ఆత్మహత్య

లక్కిరెడ్డిపల్లి మార్చి 15 ప్రభాతవార్త

బ్రతుకు పై విరక్తి చెంది వంటేరు ప్రసాద్( 26) విష ద్రావం తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై గోల్కొండ శోభ తెలిపారు పోలీసుల కథ మేరకు వివరాలు ఇలా ఉన్నాయి కస్తూరి రాజు గారి పల్లికి చెందిన వంటేరు ప్రసాదు తన భార్య మూడు సంవత్సరాల క్రితం మృతి చెందిందని దీంతో అప్పట్లో మృతుడి పై కేసు నమోదు అయినదని ఈ కేసు పై కొన్ని రోజులుగా కోర్టుకు వాయిదాలు తిరుగుతున్నాడని ఈ మధ్య కాలంలోనే గురువారం లక్కిరెడ్డిపల్లి కోర్టుకు వాయిదాకి వెళ్లి పందేలపల్లె సమీపంలో నీ వెలుగల్లు ప్రాజెక్టు కాలువ లో మద్యంలో విష ద్రావం కలుపుకొని సేవించి మృతి చెందాడని అయితే శుక్రవారం మృతి చెందాడని ఎవరూ గమనించక పోయినా ఆదివారం ఉదయాన్నే కొంతమంది పశువుల కాపరులు ఆ రోడ్డు మార్గాలు వెళ్తుండగా వెలుగులు ప్రాజెక్టు కాలువలో శవం కనిపించడంతో గమనించిన స్థానికులు వెంటనే 100 కు ఫోన్ చేసి పోలీసులకు సమాచారం ఇచ్చారని పోలీసుల సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించి కేసు నమోదు చేసినట్లు ఆమె తెలిపారు మృతుడికి ముగ్గురు ఆడపిల్లలు ఉండగా ఆరు నెలల కిందట ఒక పాప మృతి చెందని ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారని ఆమె తెలిపారు.

## గంగమ్మ తల్లికి ఘనంగా పూజలు

లక్కిరెడ్డిపల్లి మార్చి 15 ప్రభాతవార్త

మండలంలోని అనంతపురం గ్రామంలో వెలసిన గంగమ్మ తల్లికి ఆదివారం ఘనంగా పూజల నిర్వహించారు ఈ సందర్భంగా గంగమ్మ జాతర జరిగిన మూడో ఆదివారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి మొక్కుబడులు బోనాలు సమర్పించారు సందర్భంగా ఆలయ ఈవో శ్రీనివాసులు భక్తులకు చలవ పందిళ్ల త్రాగునీరు సమస్య తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేశారు లు భక్తులకు ప్రసాదాలు పంచిపెట్టారు.

## లక్ష కార్డియాక్‌లో 59వ ఉచిత వైద్య శిబిరం

ప్రొద్దుటూరు అర్బన్ మార్చి 15 ప్రభాతవార్త



ప్రతి నెల మూడవ ఆదివారం ప్రొద్దుటూరు పట్టణంలో ఉన్న లక్ష్య హాస్పిటల్ నందు పేద ప్రజల కోసం ఉచిత కంటి మరియు గుండె జబ్బుల వైద్య శిబిరం నిర్వహిస్తామని డాక్టర్ పాతకోట శ్రీనాథ్ రెడ్డి,డాక్టర్ హరిత తెలిపారు. ఆదివారం 59 వ ఉచిత వైద్య శిబిరం నిర్వహించి డా. పాతకోట శ్రీనాథ్ రెడ్డి 46 మంది రోగులను ఉచితంగా పరీక్షించి, వీరిలో 24 మందికి ఉచితంగా ఇసిజి, 9 మందికి ఉచితంగా గుండె స్కానింగ్ చేసి రోగులకు తగు చికిత్స, సూచనలు అందించారు.డాక్టర్ హరిత 36 మంది రోగులకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి, వారికి తగు చికిత్స, సూచనలు అందించారు.

## నూరు హంజా మజీద్ కమిటీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు





ప్రొద్దుటూరు మార్చి 15 ప్రభాతవార్త

రంజాన్ మాసం సందర్భంగా ఉపవాస దీక్షలు చేస్తున్న ముస్లిం మరియు నూర్ భాషా దూదేకుల సోదరులకు నూర్ అంజా మజీద్ క మిటీ ఆధ్వర్యంలో ఆది వారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం మరియు నూర్ భాషా దూదేకుల సోదరులు ఎంతో కఠిన తరంగా పవిత్రంగా అల్లాను ఆరాధిస్తూ ఉప వాస దీక్షలు చేస్తూ ప్రతిరోజు సాయంత్రం దీక్ష విరమణ చేస్తారు ఇందులో భా గంగా ఆదివారం సాయంత్రం ఉపవాస దీక్ష చేస్తున్న సోదరులకు నూర్ అంజా మజీద్ కమిటీ ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసింది ఈ ఇఫ్తార్ విందు కార్యక్ర మంలో ప్రొద్దుటూరు నూర్ భాషా దూదేకుల సంఘం నాయకులు నాగూరు పగిడాల దస్తగిరి, కొండా, మహమ్మద్ రఫీ, భగత్ సింగ్ కాలనీ మహబూబ్న గర్ అల్లా బకాష్, అల్యూమినియం దస్తగిరి ఫక్రుద్దీన్ ప్రముఖ సంఘ సేవకులు అయూబ్ ఖాన్ మరియు ముస్లిం నూర్ భాషా దూదేకుల సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పదోతరగతి పరీక్షలకు బందోబస్తు ఏర్పాటు

వేంపల్లె:మార్చి 15 ప్రభాతవార్త

పదోతరగతి పరీక్షల కేంద్రాలను వేంపల్లె సీఐ టి.నరసింహులు తనిఖీలు నిర్వహించారు. ఆదివారం పదోతరగతి పరీక్షల కేంద్రాలైన ఏపి రెసిడెన్షియల్ గురుకుల మైనారిటీ పాఠశాల, జడ్పీ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలను సందర్శించారు. అనంతరం అక్కడ ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు. సిఐ మాట్లాడుతూ ఈనెల 16 నుంచి ఏప్రిల్ 1వ తేది వరకు కొనసాగే పదోతరగతి పరీక్షలు సజావుగా జరిగేలా పోలిస్ బందోబస్తును పటిష్టంగా ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. పరిక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉన్నందున.. దీనికి అణుగుణంగా చర్యలు చేపట్టామన్నారు. స్థానిక హెచ్ పి గ్యాస్ గౌడన్ ను వేంపల్లె సీఐ టి.నరసింహులు తనిఖీ నిర్వహించారు.

# మైనార్టీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట

### శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్‌రెడ్డి



రంజాన్ తోఫాను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

పీలేరు మార్చి 15 ప్రభాతవార్త:
నియోజకవర్గంలోని కలకడలో కూటమి ప్రభుత్వం మైనార్టీల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు పరుస్తూ ఆదుకుంటుందని ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్‌రెడ్డి అన్నారు. అన్నమయ్య జిల్లా కలకడ పట్టణంలోని ముస్లిం సోదరులు, మత పెద్దలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. రంజాన్ పర్వదినం సందర్భంగా మైనార్టీ నాయకులు జాఫర్ హుస్సేన్ ఏర్పాటుచేసిన రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమంలో పాల్గొని ఆయన ముస్లిం సోదర సోదరీమణులు పలువురికి "తోఫా" అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇమామ్ మోజన్‌లకు గౌరవ వేతనం, హజ్ యాత్రికులకు ఆర్థిక సాయం, మైనార్టీ మహిళలకు ఉచిత కుట్టు మిషన్లు పంపిణీతోపాటు ఉపాధి కల్పన మసీదుల నిర్వహణ చేపడుతుందని, రంజాన్ పండుగ సందర్భంగా కూటమి ప్రభుత్వం ఇఫ్తార్ విందు కోసం ప్రతి జిల్లాకు ఆర్థిక సహాయం అందించిందన్నారు. మైనార్టీల అభివృద్ధి, వారి జీవన ప్రమాణాలను పెంచడానికి రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని నియోజవర్గంలో మరింత అభివృద్ధి జరగాలన్న రాబోయే పంచాయతీ ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం బలపరిచిన వారికి ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ నాయుడు సింగిల్ విండో చైర్మన్ వెంకటరమణ నాయుడు బాలయ్యగారిపల్లి సర్పంచ్ విశ్వనాథ్ బివిస్వామి జిలాని ముబారక్ అలీ ఇర్ఫాన్ ఖాజా కరీముల్లా కోఆప్షన్ మెంబర్ ఇనాయకుల్లా ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, అనుబంధ సంఘాలు, ముస్లిం మత పెద్దలు, కార్యకర్తలు, నల్లారి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ప్రయాణికుల భద్రతే డ్రైవర్ల బాధ్యత

### ఏఎంసీ చైర్మన్ రామమూర్తి



ఆటో డ్రైవర్లకు యూనిఫామ్ పంపిణీ చేస్తున్న దృశ్యం

పీలేరు మార్చి 15 ప్రభాతవార్త:
స్థానిక మార్కెట్ యార్డ్ ఆవరణలో ఆటో చోదకులతో వారు ఆదివారం సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో చోదకులకు యూనిఫామ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఆటో డ్రైవరు యూనిఫామ్ ధరించి వాహనాలు నడపాలని ప్రయాణికుల పట్ల గౌరవంగా మెదగాలని, వాహనాలకు ఓవర్ టెక్ చేయకుండా వేగం తగ్గించి నడుపుకోవాలని వారు చోదకులకు సూచించారు. చరవాణి లో మాట్లాడుతూ వాహనం నడపరాదని ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడుపుకోవాలని డ్రైవర్లను ఉద్దేశించి మాట్లాడారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గోళ్ళ కిషోర్ నాయుడు, మైనార్టీ నాయకులు షఫీ వుల్లా, పట్టణంలోని ఆటో డ్రైవర్లు పలువురు పాల్గొన్నారు.

## మహిళలకు నాటుకోళ్ళ పంపిణీ



ప్రొద్దుటూరు మార్చి 15 ప్రభాతవార్త
ప్రొద్దుటూరు మండలం కొత్తపల్లి పంచాయతీ పరిధిలోని లింగాపురం గ్రామంలో స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఆదివారం ఎపిఎం వెంకటరమణ నాటుకోళ్ళ యూనిట్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ సెర్ప్ పథకం కింద గ్రామీణ మహిళల ఆర్థిక సాధికారత కోసం స్వయం సహాయక సంఘాలకు పెరటి కోళ్ళ పెంపకం కోసం పంపిణీ చేపట్టినట్టు తెలిపారు. ఒక యూనిట్ లో పది కోళ్ళు ఉంటాయని స్వయం సహాయక సంఘాలు సభ్యులు 3500 చెల్లించి తమకు కావలసిన కోళ్ళను పొందవచ్చని తెలిపారు.

## ఉగాది పర్వదినాన కబడ్డీ టోర్నమెంట్

ముద్దనూరు, మార్చి 15 ప్రభాతవార్త:



మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని తహశిల్దార్ కార్యాలయ భవనం సమీపాన క్లబ్ ఆవరణలో ఈనెల 19వ తేదీ ఉగాది పర్వదినాన ఈశ్వర్ కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో పోటీలు నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కబడ్డీ పోటీలలో పాల్గొన జట్టు 300 రూపాయలు రుసుము చెల్లించి పాల్గొనాలని పేర్కొన్నారు. ఆట నియమ నిబంధనలను ఎంపెర్ల పర్యవేక్షణలో ఉంటుందని వారు చెప్పిన విధముగానే జట్టు సభ్యులు నడుచుకోవాలని సూచించారు. ఈ పోటీలలో గెలుపొందిన జట్టుల జట్టు సభ్యులకు మొదటి బహుమతి 5000 రెండవ బహుమతి 3000 మూడవ బహుమతి 1000 రూపాయలు విలువగల ట్రోఫీలు అందజేస్తున్నట్లు వివరించారు. మరింత సమాచారం కొరకు హుస్సేన్ 7026 876960, వంశి 8919990954, నరసింహ 90322 50302 సంప్రదించాలన్నారు.

## 10 మంది కంటి రోగులకు ఆపరేషన్లు




రాయచోటి మార్చి 15 ప్రభాతవార్త
రాయచోటి మండల పరిధిలోని చెన్నముక్కపల్లి గ్రామంలో గల లయన్స్ కంటి ఆసుపత్రిలో ఆదివారం జరిగిన కంటి వైద్య శిబిరంలో 10 మంది కంటి రోగులకు ఆపరేషన్లు నిర్వహించారు. ఈ సందర్భంగా రాయచోటి నియోజకవర్గంతో పాటు రాజంపేట, రైల్వేకోడూరు, సుండుపల్లె, వీరబల్లి, యర్రావారిపాలెం, కేవీపల్లి, కలకడ, కలికిరి, పీలేరు, గుర్రంకొండ, పెద్దమండెం, ఎన్.పి.కుంట, చక్రాయపేట, కడప తదితర ప్రాంతాల నుండి వచ్చిన 30 మంది కంటి రోగులకు పరీక్షలు నిర్వహించిన కంటి వైద్యులు అందులో అర్హులైన 10 మంది కంటి రోగులకు ఆపరేషన్లు నిర్వహించారు. అలాగే గతంలో ఆపరేషన్ చేయించుకున్న 25 మంది కంటి రోగులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా అద్దాలు,మందులు పంపిణీ చేశారు.అనంతరం కంటి ఆపరేషన్ల కోసం వచ్చిన కంటి రోగులతో పాటు వారి వెంట ఉన్న సహాయకులకు గుర్రంకొండ మండలం నడిమికండ్రిగ పంచాయతీలోని మోటుకు గ్రామానికి చెందిన దాత ఎన్నారై ఎర్రగొండ గోవర్ధన్ రెడ్డి సహకారంతో అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ కంటి ఆసుపత్రి చైర్మన్ వైవిఆర్ స్వరూప్ గుప్తా,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చెన్నూరు అన్వర్ భాష, లైన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు మిఠాయిగిరి మహమ్మద్ ఖాసిం,లయన్ రెడ్డప్పరెడ్డి,న్యాయవాది లయన్ పవనిష్ రెడ్డి,కంటి వైద్యులు సురేష్ బాబు,భార్గవి,ఆత్మాలిక్ అసిస్టెంట్ మూలి రాజగోపాల్ రెడ్డి,ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 21 ఎర్రచందనం దుంగలను స్వాధీనం..

సుండుపల్లె, మార్చి 15,ప్రభాతవార్త :
మండల పరిధిలోని రాయవరం క్రాస్ దగ్గర గత రాత్రి వాహనాలను తనిఖీ చేయడం జరిగిందని, ఒక ఇన్నోవా వాహనం ఆగకుండా వెళ్లగా గుండ్లపల్లి దగ్గరలోని గొల్లపల్లి చెరువు దగ్గర వాహనాన్ని ఆపి అందులోని 21 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకొన్నామని ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజి అధికారి రమేష్ బాబు,ఫారెస్ట్ బీట్ అధికారి అంజనా స్వాతి,మరియు ముడుంపాడు బీట్ అధికారి వెంకటేశ్వర్లు, రాయవరం బేస్ క్యాంపు సిబ్బంది తదనంతరం జిల్లెళ్ల మంద కనుమ దగ్గర 10 ఎర్రచందనం దుంగలను స్వాధీనం వేసుకొన్నామని ఆయన తెలియజేసారు.

## పదో తరగతి పరీక్షలకు గట్టి పోలీస్ బందోబస్తు



మదనపల్లె క్రైమ్ మార్చి 15 ప్రభాతవార్త.
అన్నమయ్య జిల్లాలో సోమవారం నుండి ప్రారంభం కానున్న పదవ తరగతి వార్షిక పరీక్షలను అత్యంత పారదర్శకంగా నిర్వహించేందుకు పోలీసు శాఖ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని ఎస్పీ ధీరజ్ కునుబిల్లి తెలిపారు. ఆదివారం ఆయన పోలీసు అధికారులతో సమీక్ష నిర్వహించి, బందోబస్తుపై కీలక ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలోని 124 కేంద్రాలలో ఉదయం 9.30 నుండి మధ్యాహ్నం 12.45 గంటల వరకు పరీక్షలు జరగనున్నాయన్నారు. గతంలో జరిగిన కొన్ని సంఘటనలను దృష్టిలో ఉంచుకుని ఈసారి మరింత అప్రమత్తంగా వ్యవహరిస్తున్నట్లు ఎస్పీ పేర్కొన్నారు. పరీక్షా కేంద్రంలోకి ప్రవేశించే విద్యార్థులు, ఇన్విజిలేటర్లు, ఇతర సిబ్బందిని క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే అనుమతిస్తారన్నారు. విద్యార్థినుల కోసం మహిళా పోలీసులను నియమించినట్లు తెలిపారు. స్మార్ట్ ఫోన్లు, బ్లూటూత్, స్మార్ట్ వాచ్‌లను లోపలికి అనుమతించమని, పరీక్షా విధులు నిర్వహించే సిబ్బంది, బందోబస్తు పోలీసులు సైతం తమ ఫోన్లను స్విచ్ఛాఫ్ చేసి ప్రవేశ ద్వారం వద్దే డిపాజిట్ చేయాలన్నారు. కేంద్రం చుట్టూ 144 సెక్షన్ అమలులో ఉంటుందనన్నారు. పరీక్షా కేంద్రాల పరిసరాల్లోని అన్ని జిరాక్స్ సెంటర్లు పరీక్షలు ముగిసే వరకు మూసివేయాలన్నారు. సమస్యాత్మక కేంద్రాల వద్ద అదనపు పోలీసు బలగాలను మోహరించామన్నారు. మొబైల్ స్క్వాడ్లు నిరంతరం పర్యవేక్షిస్తాయన్నారు.

## అందరినీ అక్షరాసులుగా తీర్చిదిద్దుదాం

లక్కిరెడ్డిపల్లి మార్చి 15 ప్రభాతవార్త



నిరక్షణ నిర్మూలించి అందరినీ అక్షరాసులుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని ఎంపీడీవో రెడ్డయ్య పేర్కొన్నారు ఆదివారం కోనంపేట దప్పేపల్లి ఎర్రగుడి గ్రామాలలో అక్షంద్ర కార్యకలాభావంగా ఎఫ్ ఎల్ ఎన్ ఏ 45 కేంద్రాల్లో పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్ష కేంద్రాలను ఎంపీడీవో పరిశీలించారు ప్రతి ఒక్కరు అక్షరాశులుగా ఎదగాలని నిరక్షరాశులుగా ఉండకూడదు అన్నారు విద్య చాలా గొప్పదని ప్రతి ఒక్కరు విద్య నేర్చుకోవాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో నాగేంద్ర వరప్రసాద్ బాబు ఏపిఎం నిరంజన్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉచిత పరీక్ష సామగ్రి పంపిణీ

### - ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని సూచనలు



కలికిరి, మార్చి 15, ప్రభాతవార్త:
రాష్ట్ర వ్యాప్తంగా సోమవారం నుంచి ప్రారంభం కానున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షల నేపథ్యంలో విద్యార్థుల్లో ఉత్సాహం, ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు కలికిరి పట్టణానికి చెందిన జీవశాస్త్ర ఉపాధ్యాయురాలు జానం సుజాత ఆదివారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. గత 17 సంవత్సరాలుగా పదో తరగతి విద్యార్థులకు పబ్లిక్ పరీక్షల సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ వారికి అవసరమైన నూతన పరీక్షా సామగ్రిని అందించడం, పరీక్షలకు సంబంధించిన పలు సూచనలు, సలహాలు ఇవ్వడం ఆమె ఆనవాయితీగా కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా కలికిరి పట్టణంలోని ఇందిరమ్మ కాలనీ పరిధిలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (టి.చదివేవాండ్లపల్లి)లో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు ఆదివారం పరీక్షలకు అవసరమైన పరీక్షా సామగ్రిని ఉచితంగా అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ విద్యార్థులు పబ్లిక్ పరీక్షలను భయపడకుండా ఆత్మవిశ్వాసంతో, సమయపాలన పాటిస్తూ రాయాలని సూచించారు. పరీక్షల సమయంలో పాటించాల్సిన ముఖ్య సూచనలు, సలహాలను కూడా వివరించారు. ముఖ్యంగా ప్రశ్నాపత్రాన్ని జాగ్రత్తగా చదవడం, సమయాన్ని సద్వినియోగం చేసుకోవడం సమాధానాలను స్పష్టంగా శుభ్రంగా రాయడం వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. పరీక్ష కేంద్రంలో పాటించాల్సిన జాగ్రత్తలు, నియమాలను, పరీక్షకు వెళ్లే ముందు అవసరమైన సామగ్రిని సిద్ధంగా ఉంచుకోవాలని, హాల్‌టికెట్ తప్పనిసరిగా వెంట తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో పరీక్షల పట్ల నమ్మకం, ధైర్యం పెరిగిందని విద్యార్థులు తెలిపారు. జానం సుజాత చేపట్టిన ఈ కార్యక్రమాన్ని విద్యార్థులు, తల్లిదండ్రులు అభినందించారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

పులివెందుల,మార్చి 15 , ప్రభాతవార్త :
పులివెందుల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి ఆధ్వర్యంలో ఆదివారం 'ప్రజా దర్బార్' కార్యక్రమం నిర్వహించబడింది. నియోజకవ ర్గంలోని పలు గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను ఆయనకు నేరుగా వినిపించారు.ఈ సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురైన సామాన్యులకు న్యాయం చేయడం కోసమే ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నామని తెలిపారు. బాధితుల నుంచి స్వీకరించిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, తక్షణ పరిష్కారం కోసం సంబంధిత శాఖల అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి ఆదేశాలు జారీ చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని, ప్రజా సమస్యల పరిష్కారంలో జాప్యం ఉండకూడదని అధికారులకు సూచించారు. నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, వారి కష్టసుఖాల్లో భాగస్వాములమవుతామని భరోసా ఇచ్చారు. పాలనను ప్రజల చెంతకు తీసుకెళ్లి పులివెందుల నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తామని పునరుద్ఘాటించారు.



## పరీక్షల కాలం మీ ఆరోగ్యం భద్రం

### వైద్యురాలు శ్రీగిరీష



పీలేరు మార్చి 15 ప్రభాతవార్త:
విద్యార్థులకు పరీక్షల వేళా సరైన ఆహార ప్రణాళిక అవసరమని,ఫలితంగా మేలైన ఆరోగ్యాన్ని అందిపుచ్చుకోవచ్చునని, తలుపుల పి.హెచ్.సి ప్రదాన వైద్యాధికారులు డా:శ్రీగిరీష 10 తరగతి పరీక్షలు వ్రాసే విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు. పిల్లలు ఈ తరుణములో జంక్ ఫుడ్ జోలికి వెళ్లరాదని వీటిలో అధిక ఉప్పు,క్రొవ్వు, తీపి మోతాదు శరీరములో మించితే కడుపులో మంట, జీర్ణశక్తిలోపించడం,నిద్ర పట్టకపోవడా,అర్థం లేని ఆందోళన మొదలగు ఆరోగ్య సమస్యలతో విద్యార్థి మెరుగైన లక్ష్యాలకు దూరమవుతాడని, కావున అమ్మ చేసిన ఇంటిబోజనం ఆరగించడం శ్రేష్ఠమని, సులువుగా జీర్ణమయ్యే ఆకుపచ్చని తాజా కాయగూరలు, ఆకుకూరలు విధిగా వంటల్లో ఉండేటట్లు, వేడిగా వుండే ఆహార పదార్థాలతో పాటు,సురక్షిత నీరు, ద్రాక్ష,బత్తాయి,ఆపిల్ జ్యూస్ అధికంగా తీసుకుంటూ, రోజుకు 6 నుండి 8 గంటల నిద్ర మంచిదని,అధిక ఎండలు దృశ్యా ప్రతికూల ఆరోగ్య సమస్యలు ఉత్పన్నమైతే తక్షణం దగ్గర్లోని డాక్టర్ ని సంప్రదించాలని డా:శ్రీగిరీష విద్యార్థులకు సూచన లిచ్చారు. కార్యక్రమంలో డిప్యూటీ హెచ్ఇఒ కొండయ్య పాల్గొన్నారు.

## చదువు సమాజానికి వెలుగు

### వయోజన విద్య సూపర్వైజర్ ఈశ్వరయ్య

వేంపల్లె:మార్చి 15 ప్రభాతవార్త



అన్నింటికీ విద్యా ముఖ్యమైందని, చదువు సమాజానికి వెలుగు అని వయోజన విద్య సూపర్వైజర్ ఈశ్వరయ్య వెల్లడించారు. ఆదివారం ఉల్లాస్(అక్షరాంధ్ర) ఫైనల్ పరిక్షలో భాగంగా స్థానిక సచివాలయం, అంగన్వాడీ పరిక్ష కేంద్రాలను పరిశీలించారు. ప్రభుత్వం అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని, ప్రతిరోజు చదవడం, రాయడం నేర్చుకోవాలని స్వయం సహాయక సంఘాల సభ్యులకు సూచించారు. అలాగే ఎంపిడిఓ కుళాయమ్మ మాట్లాడుతూ మోసాల బారిన పడకుండా ఉండేందుకు ప్రతి ఒక్కరూ బాగా చదువుకొని, బ్యాంక్ ల నగదు లావాదేవీలు సక్రమంగా నిర్వహించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం వెంకటేశ్వర రావు, సీసీ లు రామలింగయ్య, అనిల్, జయలక్ష్మీ, బాబు, రెడ్డయ్య, సదాశివుడు, ప్రసాద్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళకు ఇచ్చే గౌరవంతోనే సమసమాజ స్థాపన సాధ్యం

మదనపల్లె క్రైమ్ మార్చి 15 ప్రభాతవార్త.
మహిళకు ఇచ్చే గౌరవంతోనే సమసమాజ స్థాపన మద్యం అవుతుందని యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి హేమలత తెలిపారు. మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా యుటిఎఫ్ అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కే.హేమలత ఆధ్వర్యంలో మదనపల్లి పట్టణంలోని అరుణోదయ పాఠశాల ప్రాంగణంలో ఆదివారం మహిళా ఉపాధ్యాయులకు ఆటల, పోటీలు నిర్వహించడం జరిగింది. అనంతరం జరిగిన సమావేశంలో హేమలత, రాష్ట్ర కార్యదర్శి జాబిర్‌లు మాట్లాడుతూ మహిళలకు సమాన హక్కులు, సమాన అవకాశాలు రాజ్యాంగం కల్పించినప్పటికీ వాటి అమలులో పాలకులు నిరక్ష్యం తగదన్నారు. మహిళల రక్షణ కోసం అత్యాచార నిరోధక చట్టం, గృహహింస నిరోధక చట్టం, నిర్భయ వంటి చట్టాలు చేసినప్పటికీ మహిళల మీద ఆకృత్యాలు ఏమాత్రం తగ్గకపోవడం బాధాకరమన్నారు. మహిళలు తమ హక్కుల కోసం ప్రశ్నిస్తూ, పోరాటాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బి చంద్రశేఖర్ మాట్లాడుతూ పాఠశాలల్లో మహిళ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించుటకు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షులు శ్రీలత, జిల్లా కోశాధికారి భాస్కర్ రెడ్డి, యూ టీ ఎఫ్ మహిళా కన్వీనర్ శిరీష, మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల జిల్లా కన్వీనర్ సాదిక్ ఖాన్, మదనపల్లి మండలం అధ్యక్షులు నాగభూషణం నాయుడు, ప్రధాన కార్యదర్శి విజయ్‌కుమార్, చౌడేపల్లి మండలం ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు రామసముద్రం ప్రధాన కార్యదర్శి నూర్జహాన్, రమ్య భార్గవి, నాగరత్న, శివగంగ మొదలగు మహిళా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## ఇఫ్తార్ విందులో పాల్గొన్న వంకెల పెద్ద పోలిరెడ్డి



బద్వేల్ అర్బన్ మార్చి 15 ప్రభాతవార్త :
పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులు ఉపవాస దినాల్లో భాగంగా ఆదివారం సాయంత్రం సిద్ధవటం రోడ్డు లోని పెద్ద మసీద్ ఆత్మ మసీదులో ముస్లిం సోదరులకు ఘనంగా ఇఫ్తార్ విందును వైఎస్ఆర్సిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వంకెల పెద్ద పోలిరెడ్డి ఏర్పాటు చేశారు, ముస్లిం సోదరులు కమిటీ సభ్యులు వారికి సాధర్వంగా ఆహ్వానించి సత్కరించారు, అనంతరం పలువురు ముస్లింల పెద్దలతో కలిసి వారు ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు, ఈ సందర్భంగా వంకెల పెద్ద పోలిరెడ్డి మాట్లాడుతూ అల్లా దయ ఉపవాసాలు చేస్తున్న ప్రతి ముస్లిం సోదరులు అందరికీ మంచి జరగాలని వారు ఆకాంక్షించారు, అనంతరం ఫాతిమా మసీద్ ప్రాంగణంలో పలువురికి ఇఫ్తార్ విందును వారి చేతుల మీదుగా వడ్డించి ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు పలువురికి తెలియజేశారు,ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మాజీ స్టేట్ డైరెక్టర్ షేక్ అల్లా బకాస్, వైఎస్ఆర్సిపి యువజన విభాగం నియోజకవర్గ మాజీ అధ్యక్షులు కామిరెడ్డి సుధాకర్ రెడ్డి, కౌన్సిలర్ హాసన్, మాజీ స్టేట్ డైరెక్టర్ షేక్ మహబూబ్ బాషా (బిగ్ బాస్) వైసీ తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డెమ్మకొండలో భక్తుల సందడి

గుర్రంకొండ, మార్చి 15, ప్రభాతవార్త
చెర్లోపల్లెలో వెలసిన శ్రీరెడ్డెమ్మకొండ ఆలయం ఆదివారం భక్తులతో సందడిగా మారింది. ఈ ఆలయంలో ప్రతి ఆదివారం మరియు గురువారం. భక్తులు అధిక సంఖ్యలో తరలి వస్తుంటారు. సంతానం కోసం వచ్చిన మహిళలు పుష్కరిణిలో స్నానమాచరించి గర్భగుడి ముందు వరపడడం జరుగుతుంది. సంతానం కలిగిన వారు రెడ్డెమ్మతల్లికి హుండీలో నగదు, బంగారు నగలు, వెండి విగ్రహాలు, చీర, సారె, గోదానము వంటివి. మొక్కులు చెల్లించుకొంటుంటారు. ఈ ఆలయానికి మన రాష్ట్రాల నుండీనే కాక కర్నాటక, తమిళనాడు రాష్ట్రాల నుండీ కూడా భక్తులు అధిక సంఖ్యలో వస్తుంటారు. ఈ ఆలయ ప్రత్యేకత ఏమంటే హిందువులతోపాటు ముస్లిం సోదరులు కూడా ఈ ఆలయానికి వచ్చి పూజలు చేస్తుంటారు. వరపడినా సంతానం కాకుంటే అమ్మవారి వారసుల దగ్గర పసురును మహిళలు త్రాగి పోతుంటారు.

## రైతుల ఖాతాల్లో రెండు రోజుల్లో జమ

దువ్వూరు, మార్చి 15, ప్రభాతవార్త:
అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకానికి సంబంధించిన 6వేల రూపాయలు రెండు, మూడు రోజుల్లో రైతుల ఖాతాల్లో జమవుతాయని మండల వ్యవసాయ అధికారి అమర్ నాథ్ రెడ్డి అన్నారు. ఈ రెండు పథకాలకు సంబంధించి ఈ నెల 13వ తేదీ 4వేలు, 2వేలు చొప్పున కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విడుదల చేశాయన్నారు. విడుదల చేసిన తర్వాత శని, ఆదివారాలు సెలవు దినాలు కావడంతో రైతుల ఖాతాల్లో జమ కావడం లేదన్నారు. బుధవారం లోపల రైతు ఖాతాల్లో ఈ నిధులు జమ అవుతాయని తెలిపారు. అలా నిధులు జమకాని పక్షంలో రైతులు తమకు సంబంధించిన ఆధార్ కార్డు అలాగే ఫోన్ నెంబరు తీసుకొని వస్తే వివరాలు తెలియజేస్తామన్నారు. బుధవారం లోపల పడకపోతే రైతు సేవ కేంద్రాలకు వెళ్లి సిబ్బందిని కలవాలని తెలిపారు.

## జూదం ఆడుతున్న 6 మంది వ్యక్తులు అరెస్ట్

పోరుమామిళ్ల రూరల్, మార్చి 15 ప్రభాతవార్త:
పోరుమామిళ్ల పట్టణంలోని మలకత్వ చెరువు సమీపంలో ఉన్న ఆంజనేయస్వామి గుడి వెనుక కంపచెట్లలో మంగతాయి అనే జూదం ఆడుతున్న ఆరుగురిని అరెస్టు చేసినట్లు ఎస్సై హనుమంతు తెలిపారు. వారి వద్ద నుండి రూ.7500 నగదు స్వాధీనం చేసుకొని 6 మంది పై కేసు నమోదు చేశామన్నారు. ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న బీటెక్ రవి

పులివెందుల, మార్చి 15, ప్రభాతవార్త :
పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని సింహాద్రిపురంలో ముస్లిం మైనారిటీ సోదరులు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో నాయకులు శ్రీ బీటెక్ రవి (మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి) ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, ఉపవాస దీక్షలను విరమింపజేశారు. అనంతరం అందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. రంజాన్ పండుగ సోదరభావానికి, దాతృత్వానికి ప్రతీక అని ఆయన ఈ సందర్భంగా కొనియాడారు.ఈ కార్యక్రమంలో వేంపల్లె టీడీపీ ఇంచార్జ్ అజ్జుగుట్టు రఘునాథరెడ్డి తుంగభద్ర ప్రాజెక్టు హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి, పుప్పాల శ్రీధర్ రెడ్డి,సుదర్శన రెడ్డి, చర్మాల రఫీ నబి రసూల్ ,కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



### పదో తరగతి పరీక్షలకు

## పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు

### - పరీక్షా కేంద్రాల ఇన్విజిలేటర్లు, సిబ్బంది మాత్రమే ఉండాలి



కడప క్రైం, మార్చి 15, ప్రభాతవార్త:
ఈ నెల 16 నుంచి ఏప్రిల్ 1 వరకు ప్రతీ రోజు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు నిర్వహించున్న పదో తరగతి పరీక్షలు సజావుగా జరిగేలా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు వైఎస్ఆర్ కడప జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షల సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు శాఖ తరుపున అన్ని కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నామన్నారు. పరీక్షా పత్రాలు భద్రపరిచే స్ట్రాంగ్ రూంల వద్ద సిబ్బందితో పటిష్ట భద్రాత ఏర్పాటు చేశామని పరీక్ష పేపర్లు కేంద్రాలకు తీసుకొచ్చేటప్పుడు సమాధాన పత్రాలు తీసుకెళ్లేటప్పుడు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని పరీక్షా కేంద్రాల ఆవరణలో బయట వ్యక్తులు లేకుండా చర్యలు తీసుకున్నామని పరీక్షా కేంద్రాల సమయంలోని అన్ని జిరాక్స్ సెంటర్లను మూసివేయిస్తున్నామని తెలిపారు. కేంద్రాల వద్ద ఎలాంటి అవకతవకలు, మాల్‌ప్రాక్టీస్ జరగకుండా పోలీసు సిబ్బందికి ఎస్పీ సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఏ పరీక్షా కేంద్రం వద్ద అయినా ఎటువంటి చిన్న ఘటనలు జరిగినా వెంటనే డయల్ 112 కు సమాచారం అందించాలని జిల్లా ప్రజలకు ఎస్పీ తెలిపారు.

## గ్యాస్ సరఫరాపై తనిఖీలు

### - బ్లాక్ మార్కెటింగ్‌కు అడ్డుకట్ట



కడప క్రైం, మార్చి 15, ప్రభాతవార్త:
జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు ఆదివారం జిల్లాలో ఎల్‌పీజీ గ్యాస్ సరఫరా మరియు నిల్వలపై పోలీసు అధికారులు, సిబ్బంది తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ గ్యాస్ ఏజెన్సీ అధికారులకు కౌన్సెలింగ్ నిర్వహించి గ్యాస్ కొరతపై వస్తున్న వివాదాల దృష్ట్యా చట్టం మరియు శాంతిభద్రతలు కాపాడేందుకు అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని హెచ్‌పీ, ఇండేన్, భారత్ పెట్రోలియం గ్యాస్ గోడౌన్‌లను తనిఖీ చేసి స్టాక్ నిల్వ మరియు డెలివరీ వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా గ్యాస్ సిలండర్లను బ్లాక్ మార్కెట్ చేయరాదని, అలాంటి చర్యలు చేపట్టినట్లయితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

## నేటి నుంచి పది పరీక్షల ప్రారంభం

సుండుపల్లె ,మార్చి15,ప్రభాతవార్త :
మండల వ్యాప్తంగా నేటి నుంచి పదవ తరగతి వార్షిక పరీక్షలు ప్రారంభం. పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు విద్యాశాఖ అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. మండలంలోని వివిధ పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించామని, పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకున్నామని అధికారులు చెప్పారు. విద్యార్థులు సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. అలాగే హాల్ టికెట్ తప్పనిసరిగా వెంట తీసుకురావాలని తెలిపారు.పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా తగిన భద్రతా ఏర్పాట్లు కూడా చేసినట్లు అధికారులు వెల్లడించారు.

## ఇంటి పన్నులు త్వరగా వసూలు చేయాలి

దువ్వూరు, మార్చి 15, ప్రభాతవార్త:



గ్రామ పంచాయతీల్లో పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది కలిసి గ్రామంలోని ఇంటి పన్ను, నీటి కులాయి పన్నులను త్వరగా వసూలు చేయాలని ఎంపీడీవో సుబ్బారెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన దువ్వూరులో ఇంటి పన్ను వసూళ్లను ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కొన్ని వీధులలో తిరిగి ఇంటి పన్ను చెల్లించని వారికి నచ్చజెప్పి వారితో పన్నులు చెల్లించే విధంగా అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మార్చిలోగా ఖచ్చితంగా ఇంటి పన్నులు వసూలు చేయాలని సూచించారు. అలా చెల్లించకపోతే ఎందుకు ఇంటి యజమాని పన్ను చెల్లించలేదో ఆ వివరాలు కూడా పంచాయతీ కార్యదర్శులు తెలియజేయాలన్నారు. అందువల్ల సిబ్బంది పూర్తిగా వసూలు చేసే బాధ్యత వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్డి హరికృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.